రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు ఛీఫ్-ఎడిటర్



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 89 | బుధవారం 30 - 4 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 89 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 30 WEDNESDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం

### పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధానమంత్రి మోదీ కీలక భేటీ



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యా ప్తంగా కలకలం రేపిన నేపథ్యంలో, భద్రతా పరిస్థితులపై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధానమ ంత్రి అధికారిక నివాసంలో జరిగిన ఈ కీలక భేటీలో దేశ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. సుమారు గంటన్నర పాటు సాగిన ఈ సమావేశానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ తో పాటు త్రివిధ దళాల అధిపతులు, ఇతర కీలక భద్రతా అధికారులు హాజరయ్యారు. ప్రధాని నివాసం ఈ అత్యున్నత స్థాయి చర్చలకు వేదికైంది.ముఖ్యంగా పహల్గామ్ దాడి అనంతర పరిణామాలు, సరిహద్దుల్లో ప్రస్తుత భద్రతా వాతావరణం, దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చించారు. ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవడానికి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై కీలక వ్యూహరచన జరిగినట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ బలగాల శక్తి సామర్థ్యాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే జాతీయ సంకల్పమని ప్రధాని పునరుద్ఘా టించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ఉగ్రవా దాన్ని అణచివేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారికి తగిన రీతిలో గట్టి బదులిస్తామని కూడా ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

**కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కార్యాలయంలోనూ..**

ఇదిలా ఉండగా, ఇదే అంశంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలోనూ మంగళ వారం సాయంత్రం మరో ఉన్నతస్థాయి సమా వేశం జరిగింది.కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో వివిధ కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) డైరెక్టర్ జనరల్స్ పాల్గొన్నారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సహస్త్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ), ఇండో-టిబిటెన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ), అస్సాం రైఫిల్స్ డీజీలు ఇందు లో పాల్గొని, పహల్గామ్ దాడి అనంతర చర్యలు, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష జరిపినట్లు తెలుస్తోంది.

## పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరూ ధోనీలా తయారుకావాలి: జగన్

- వైసీపీ జిల్లా అధ్యక్షులతో పార్టీ అధినేత వైఎస్ జగన్ సమావేశం
- పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రధాన చర్చ
- ప్రతిపక్షంలో చురుకైన పాత్ర పోషించాలని నేతలకు పిలుపు



అమరావతి: వైసీపీ అధినేత జగన్ పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఈరోజు పార్టీ జిల్లా అధ్యక్షులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అనుస రించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షంగా సమర్థవంతంగా పని చేయాల్సిన తీరుపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లా డుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే నాయ కుల్లో ఉండే నిజమైన నాయకత్వ ప్రతిభ బయటపడు తుందని అన్నారు. “భారీ లక్ష్యం ఉన్నప్పుడే బ్యాట్స్‌మన్ ప్రతిభ ఏంటో తెలుస్తుంది. అప్పుడే అతడు ప్రజలకు ఇష్టమైన ఆటగాడు అవుతాడు. రాజకీయాల్లో కూడా ఇది అంతే. ప్రతిపక్షంలో మనం చేసే పనుల ద్వారానే మనల్ని మనం నిరూపిం చుకుంటాం. ప్రజల్లో, పార్టీలో గౌరవం, ఇమేజ్ పెరుగుతాయి. మన పనితీరుతోనే మన్ననలు పొందగలుగుతాం. అందరూ ధోనీలా తయారు కావాలి” అని చెప్పారు.జిల్లాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా అధ్యక్షులకు జగన్ పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక అంశాలపై గట్టిగా పోరాడాలని, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించాలని స్పష్టం చేశారు. “మనం రాజకీయ నాయకులం. మన జీవితాలను రాజకీయాలకే అంకితం చేశామన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూ డదు. ప్రతిపక్షంగా మనకు లభించిన అవకా శాలను వృథా చేసుకోకూడదు” అని సూచిం చారు.జిల్లా స్థాయిలో ప్రజా సంబంధిత అంశాలను సమర్థవం తంగా వెలుగులోకి తీసుకొస్తేనే ప్రజలకు మరింత చేరువ కాగలమని జగన్ అన్నారు. తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మరింత మంచి చేయగల మని, ఆ తపనతోనే రాజకీ యాలు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణా నంతరం ప్రతి ఇంట్లో తన ఫోటో ఉం డాలనుకున్నానని, అదే స్ఫూర్తితో జిల్లా అధ్యక్షులు కూడా తమ సేవలతో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. పార్టీ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఈ సం దర్భంగా ఆయన జిల్లా అధ్యక్షులకు సూచించారు.

## ఆ పాకిస్తానీయుల్ని వెనక్కి పంపద్దు

### కేంద్రానికి మొహబూబా కీలక వినతి..!



న్యూఢిల్లీ : కశ్మీర్లో పహల్గాం దాడి ఘటన తర్వాత భారత్-పాక్ మధ్య మాటల యుద్ధం పెరుగుతోంది. అలాగే పరస్పరం ప్రత్యర్థులపై కఠిన నిర్ణయాలు కూడా తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో భారత ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. పాకిస్తాన్ మద్దతుతో ఉగ్రదాడికి పాల్పడ్డ వారి విషయంలో తీసుకునే చర్యల విషయంలో ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు లేకున్నా కేంద్రం తాజాగా తీసుకున్న ఓ నిర్ణయం విషయంలో మాత్రం పునరాలోచించాలన్న వినతులు వస్తున్నాయి.పహల్గాం దాడి తర్వాత కేంద్రం భారత్ లో నివసిస్తున్నపాకిస్తాన్ పౌరులందరినీ స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశించింది. అలాగే వారి వీసాల్ని రద్దు చేసింది. ఇంకా వివిధ రాష్ట్రాల్లో ఉన్న వారిని ఏరివేసి వెంటనే పాకిస్తాన్ కు పంపేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలు ఇచ్చారు. అయితే వీరిలో కొందరు భారతీయుల్ని పెళ్లి చేసుకున్న పాకిస్థానీలు ఉన్నారు. వీరి విషయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఇవాళ కేంద్రానికి ఇదే వినతి చేశారు. భారతీయుల్ని పెళ్లి చేసుకున్న పాకిస్తానీయుల్ని మాత్రం వెనక్కి పంపొద్దని ఆమె కోరారు. ఈ విషయంలో కేంద్రం ఇప్పటికే తీసకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఆమె కోరుతున్నారు. భారతీయుల్ని పెళ్లి చేసుకున్న పాకిస్తాన్ పౌరులు ఇప్పటికే చాలా ఏళ్లుగా ఇక్కడ నివసిస్తున్నారని ఆమె గుర్తుచేశారు.భారతదేశం నుండి పాకిస్తాన్ జాతీయులందరినీ బహిష్కరించాలని ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు, ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్‌లో తీవ్రమైన మానవతా ఆందోళనలను లేవనెత్తాయని ఆమె తెలిపారు. 30-40 సంవత్సరాల క్రితం భారతదేశానికి వచ్చిన మహిళలు, భారత పౌరులను వివాహం చేసుకున్నవారు, కుటుంబాన్ని పెంచుకున్నవారు చాలా మంది కేంద్రం నిర్ణయం బారిన పడ్డారని పేర్కొన్నారు. ఇప్పుడు వారిని ఉన్నట్లుండి తరిమేయడం వారి కుటుంబాల్లో చిచ్చు రేపినట్లవుతుందన్నారు.

## మధుసూదన్ భార్య ఆ దాడిని వివరిస్తుంటే తట్టుకోలేకపోయాము

### మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి : జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సోమిశెట్టి మధుసూదన్ రావుకు జనసేన అగ్రనేతలు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమ ంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, పహల్గామ్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు .సామాన్య అరటి పండ్ల వ్యాపారి కుటుం బంలో పుట్టి, కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మంచి జీవితం గడుపుతున్న మధుసూదన్ రావు ఉగ్రవాదుల దాడిలో మరణించడం అత్యంత బాధాకరమని న్నారు. దాడి జరిగిన తీరును ఆయన భార్య వివరి స్తుంటే తట్టుకోలేకపోయామని ఆవేదన చెందారు.ఈ ఘటన జరిగిన వెంటనే పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించామని నాదెండ్ల తెలిపారు. మృతుడి ఆత్మశాంతికి వివిధ కార్యక్రమాల ద్వారా నివాళులర్పించామని, భారతీయుల ఐక్యతను చాటేందుకు మానవహారం కూడా నిర్వహించామని వివరించారు. పార్టీ శ్రేణులలో జాతీయవాదాన్ని పెంపొం దించేలా పవన్ కల్యాణ్ పార్టీని నిర్మిం చారని పేర్కొన్నారు.పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయ కత్వంలోని కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా దీటైన, బలమైన సమాధానం ఇస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు తీపి కబురు చెప్పిన ఏపీ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవా కాలాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, జిల్లా కార్యాలయాల్లో పనిచేస్తున్న అనేక మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల పదవీకాలం ఈ ఏడాది మార్చి 31వ తేదీతో ముగిసింది. ఈ నేపథ్యంలో, వారి సర్వీసులను 2026 మార్చి 30వ తేదీ వరకు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే, ఈ సేవల పొడిగింపునకు ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. గతంలో ఆర్థిక శాఖ ముందస్తు అనుమతితో నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు మాత్రమే ఈ పొడిగింపు ప్రయోజనం వర్తిస్తుందని ఉత్తర్వులలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నిబంధన పరిధిలోకి రాని వారికి ఈ పొడిగింపు వర్తిం చదు.అంతేకాకుండా, భవిష్యత్తులో కొత్తగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగులను నియమించుకోవా లంటే,

## పెగాసస్ నివేదికపై సుప్రీం కీలక వ్యాఖ్య..

## దేశ భద్రతే ముఖ్యమని వెల్లడి



న్యూఢిల్లీ : పెగాసస్ స్పైవేర్ వివాదంపై సాంకేతిక కమిటీ సమర్పించిన నివేదికను బహిర్గతం చేయలేమని సుప్రీంకోర్టు మంగళ వారం స్పష్టం చేసింది. దేశ భద్రత, సార్వభౌ మాధికారానికి సంబంధించిన సున్నితమైన అంశాలున్నందున ఈ నివేదికను బయట పెట్టలేమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది.దేశ భద్రతకు సంబంధించిన నివేది కలోని అంశాలను బహిరంగ చర్చకు పెట్టడం సరికాదని ధర్మాసనం అభిప్రాయ పడింది. “దేశ భద్రత, సార్వభౌమాధికారానికి సంబంధి ంచిన ఏ నివేదికనూ మేం బహి ర్గతం చేయ బోం. అటువంటి నివేదికలను వీధి చర్చల పత్రంగా మార్చకూడదు” అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పెగాసస్ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.ఇదే సమయంలో వ్యక్తిగత గోప్యతా ఉల్లంఘనకు సంబంధిం చిన ఆందోళనలను పరిష్కరించే విషయాన్ని పరిశీలించవచ్చని ధర్మాసనం సూచనప్రా యంగా తెలిపింది. గోప్యతా హక్కుకు భంగం వాటిల్లిందని భావించే వ్యక్తుల నిర్దిష్ట కేసులను పరిశీలించే అవకా శం ఉందని సంకేతాలిచ్చింది. దేశ భద్రతకు అత్యంత ప్రాధా న్యతనిస్తూనే, వ్యక్తిగత గోప్యతకు సంబం ధించిన ఫిర్యాదులను వినేందుకు సుప్రీం కోర్టు సుముఖంగా ఉన్నట్లు తెలు స్తోంది. పెగాసస్ వ్యవహారంలో సుప్రీంకోర్టు పర్యవేక్షణ లో సాంకేతిక నిపుణుల కమిటీని గతంలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ నివేదికను సమర్పిం చినప్పటికీ, దానిలోని అంశాలను గోప్యంగా ఉంచాలని సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయించింది.

## ఏపీ ఈసెట్-2025 పరీక్ష షెడ్యూల్ విడుదల



అమరావతి: జేఎన్టీయూ అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్) - 2025 షెడ్యూల్‌ను నేడు విడుదల చేశారు. ఈసెట్ పరీక్షను మే 6వ తేదీన నిర్వహించనున్నట్లు జేఎన్టీయూ అనం తపురం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శనరావు మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.మే 6వ తేదీన రెండు సెషన్లలో ఈసెట్ పరీక్ష జరుగుతుందని వీసీ వివరించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో విడత పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,187 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం 110 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో కూడా ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని వీసీ సుదర్శనరావు సూచించారు. పరీక్ష ప్రారంభ సమయానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా కేంద్రంలోకి అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు గంటన్నర ముందుగానే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష హాలులోకి క్యాలిక్యులేటర్లు, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు వంటి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని ఆయన తేల్చి చెప్పారు.

# ఎడిటోరియల్

## కామ్రేడ్లు కగార్‌పై మాట్లాడరా?

నిన్న ఒకే సమయంలో ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటు వరంగల్‌లో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కగార్ పట్ల స్పందించిన తీరుతో ప్రజాస్వామిక వాదుల కళ్లల్లో ఆనందం కనిపి స్తోంది. అమాయక ఆది వాసీల హత్యలు ఆపం డి అంటూ రెండు నెలల కాలంగా తెలంగాణలో మేధావులు చేస్తున్న ప్రయత్నం ఒక మెట్టు పైకె క్కి ఒకింత విజయం సాధించారని చెప్పవ చ్చు. రెండు ప్రధాన పక్షాలను కదిలించిన శక్తి మేధా వులకు దక్కిందని ఇటు రేవంత్ రెడ్డిని కలిసిన సమయంలో వినిపించిన మాటలే ఉదాహరణ.స్వయంగా రేవంత్ రెడ్డి నక్సలైట్ల సమస్యను సామాజిక ఆర్థిక కోణంలో చూస్తామని, దీనికోసం చర్చల విషయమై సీనియర్ మంత్రి జానారెడ్డి అభిప్రాయాన్ని తీసుకుంటామని చాలా స్పష్టంగా చెప్పారు. ఇది కాకుండా త్వరలోనే కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి మావోయిస్టులపై చర్చిస్తామని కూడా రేవంత్ రెడ్డి తనను కలిసిన రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ సహా రిటైర్డ్ ప్రొఫెసర్లకు హామీ ఇవ్వడంతో ప్రజాస్వామిక వాతావరణం పట్ల మేధావులకు విశ్వాసం పెరిగింది. ఇక బీఆర్ఎస్ సభలో కేసీఆర్ మాట్లాడిన నాలుగు ముచ్చట్లతో పిడుగులనే కురిపించారు. 'ఏంది, అధికారం ఉందని అడ్డగోలుగా చంపుకుంటూ పోతే ఏం పద్ధతి? కగార్‌ను ఆపాలి అమాయకుల హత్యను ఆపాలి' అంటూ తమ పార్టీకి చెందిన కార్యకర్తలచే. నాయకులచే తీర్మానం చేయించి లక్షలాది మందితో కేసీఆర్ చప్పట్లు కొట్టించారు.

**ఊపిరి పీల్చుకున్న చర్చల కమిటీ!**

నిజానికి ఈ మధ్యకాలంలో ఎన్‌కౌంటర్లలో మరణించిన 458 మందిలో 12 మంది మాత్రమే తెలుగు రాష్ట్రాలకు చెందినవారు. అందులో ఇద్దరు ఆంధ్రప్రదేశ్‌కు, పది మంది తెలంగాణకు చెందినవారు. శాంతి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న వృద్ధ తరానికి, యువతరానికి రేవంత్ రెడ్డి, కేసీఆర్ లాంటి ప్రధాన నాయకులు ముందుకొచ్చి కగార్‌ని వ్యతిరేకించడంతో ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. ఈ నేపథ్యంలో చత్తీస్‌గఢ్, జార?ండ్, మహారాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆదివాసీ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ పట్ల, ఈ చర్య కింద చంపబడుతున్న వారి పట్ల దేశంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ప్రధానంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) స్పందిస్తున్న తీరును పరిశీలిస్తే ఆ పార్టీ నాయకులు మోస్తున్న ఎర్ర జెండాకు, కాషాయ జెండాకు పెద్ద తేడా కనిపించడం లేదు. కమ్యూనిస్టులుగా చెప్పకుంటున్నవారికి దండకారణ్యంలో జరుగుతున్న నరమేధం గురించి స్పందించే కనీస మానవత్వం కూడా లేదా? అంటూ ప్రజాసంఘాల వారు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.

**మాట్లాడటానికి సమయం లేదా?**

ఆదివాసులపై ఫాసిస్టు యుద్ధం కొనసాగుతుంటే పేరుకే వర్గ పోరాటం, మార్క్సిజం, లెనినిజంని వల్లె వేస్తూ, సీపీఎం, సీపీఐ జాతీయ నాయకత్వం కగార్‌ను వ్యతిరేకించడం కాదు కదా.. కనీస నిరసనకు కూడా ఆమడ దూరంలో ఉంటున్నారు. ఇంకా చెప్పాలంటే వీరికంటే అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నూరుపాళ్ళు నయమంటున్నారు. కేవలం నగరాల్లోని అసంఘటిత కార్మికులతో జెండా మోయించి చిన్నచిన్న ర్యాలీలకు పరిమితమైపోయిన ఈ పార్టీలకు ఆపరేషన్ కగార్ గురించి మాట్లాడే సమయం లేదా అన్నది ప్రజాసంఘాల విమర్శ. కగార్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ కరీంనగర్‌లో తలపెట్టిన ఒక సభలో ఒక పెద్ద కామ్రేడ్ హాజరై మావోయిస్టులు చేస్తున్న త్యాగాలు వ్యర్థమని చెప్పారు. దీంతో సదస్సులో ఉన్న అందరూ నోరెళ్ళ పెట్టారు. కేసీఆర్ మాదిరిగా ఒక్క సభలో కూడా ఆదివాసీల పక్షాన ఊచపోతకు వ్యతిరేకంగా మాట్లాడని కామ్రేడ్స్‌కు ఎర్ర జెండా పట్టుకునే అర్హత కూడా లేదని విమర్శలు కూడా వస్తున్నాయి. తెలంగాణ. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ప్రజాపంథా పార్టీలు వివిధ కుల సంఘాలు, ఆపరేషన్ కగార్‌కి వ్యతిరేకంగా మాట్లాడి, పోరాడే సంస్థలకు సంఘీభావాన్ని ప్రకటిస్తున్నారు. తెలంగాణలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సైతం కగార్ పేరిట ఆదివాసీ హత్యలను వెంటనే ఆపివేయాని ప్రకటన చేశారు.

**నక్సలైట్ల పేరు లేకుండా చేస్తారా?**

సాధారణంగా రాజకీయ పార్టీలు నక్సలైట్లను దేశభక్తులుగా పొగడడం, ఆ తర్వాత ఆ బాధ్యత పోలీసులకు అప్పగించడం 1983 నుండి అదే కథ నడుస్తుంది. బీజేపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక నక్సలైట్ల పేరు లేకుండా చేస్తామని బహిరంగంగా ప్రకటించి ఆ మేరకు దొరికిన వారిని దొరికినట్లు కాల్చి చంపుతూనే ఉన్నారు. పదుల సంఖ్యలో దాదాపు ఒక్కసారి గుంపుగా కాల్చివేతకు గురైన సందర్భం ఉంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌కౌంటర్ జరిగిన ప్రతిసారీ ఒక మేజిస్టీయల్ విచారణ ఉండేది. ఇప్పుడు ఆదివాసీ రాష్ట్రాల్లో అది కూడా లేదు.

**పేదరికాన్ని నిర్మూలిస్తే సంతోషిస్తాం!**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరో 11 నెలలలోగా దేశంలో మావోయిస్టులను లేకుండా చేస్తామని అనేకసార్లు ప్రకటించారు. అయితే ఇదే 11 నెలల కాలంలో పేదరికం లేకుండా చేస్తామని, కార్పొరేట్ దోపిడీ లేకుండా చేస్తామని ప్రకటిస్తే అందరూ హర్షిస్తారని మేధావులు అంటున్నారు. కాల్పుల్లో 458 మంది చనిపోయిన తర్వాత నైనా రెండు ప్రధాన పార్టీల ముందుకు రావడం హర్షణీయం. ఇప్పటికే పలుమార్లు కాల్పుల విరమణ ప్రకటించిన మావోయిస్టు పార్టీ ఆ మాటకు కట్టుబడి ఉన్నట్టు నెల రోజులుగా నిర్ధారణ అవుతుంది. ఇక కేంద్ర ప్రభుత్వానిదే ఆలస్యం. మావోయిస్టు రహిత దేశంగా చేస్తామని, ఆదివాసీలను టార్గెట్ చేసి కనిపిస్తే కాల్చివేత పద్ధతులు అడవుల్లో అమలు చేస్తున్నారని ఆందోళన చెందుతున్న వారిలో కోట్లాది మంది ఉన్నారు. అందులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేరడం ఏ విధంగా చూసినా అభినందనీయమే.

# ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,:** ప్రధాని పర్యటనకు పటిష్ట ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మే 2 వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, పర్యటన విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు, ల్కెజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రానున్న దృష్ట్యా అందరి భాగస్వామ్యంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్యాబినేట్ సబ్ కమీటి ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించి దశ దిశ నిర్ధేశిస్తున్నారన్నారు. గ్రీన్ ఫీల్డ్ రాజధాని లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో సభా వేదికకు జిల్లా నుండి బస్సు సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్య వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకు ండా తీసుకురావాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి బయలు దేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకు ండా స్థానిక పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి సుమారు లక్ష మంది కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో త్రాగునీరు, ఆహారం, తదితర అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాల న్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏర్పాట్ల సమన్వయానికి ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమిష్టి భాగస్వామ్యంతో గౌరవ ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యటనకు జిల్లా నుండి చేసిన ఏర్పాట్లను మంత్రికి వివరించారు. జిల్లా నుంచి ప్రధాన కార్యక్రమ వేదికకు చేరుకునేందుకు ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేసిన బస్సులు, ప్రతి బస్సుకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు, ప్రజలకు కల్పించిన సౌకర్యాలు, వైద్య శిబిరాలు, తదితరల అంశాల మొబల్కెజేషన్ ప్రణాళికను ఇన్‌చార్జ్ మంత్రికి వివరించారు. సమన్వయ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్. ఎం. ధ్యానచంద్ర, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డివో కె. చ్కెతన్య, తదితరులు ఉన్నారు.

# 'ద సీబీఎన్ వే' పుస్తకం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

### పుస్తకం రచించిన సత్యేంద్ర పసలపూడి




**అమరావతి,:** లి 'ద సీబీఎన్ వే ప్రిన్సిపిల్స్ ఆఫ్ విజనరీ లీడర్షిప్' పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఇన్ఫోలోబ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పసలపూడి సత్యేంద్ర రచించిన ఈ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు సచివాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. చంద్రబాబు 75 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని ఆయన విద్యాభ్యాసం, రాజకీయ నేపథ్యం, చేపట్టిన ప్రాజెక్టులు, ఐటీ పాలసీ, ఈ-గవర్నెన్స్, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు, వృద్ధిరేటు పెరుగుదలకు తీసుకున్న చర్యలు, పీపీపీ విధానం, వ్యవసాయంలో సాంకేతికతను తెచ్చి రైతుల ఆదాయం పెంపుదల, బుడమేరు వరదల సమయంలో టెక్నాలజీ వినియోగించి బాధితులను ఆదుకున్న ఘటనలు, విజన్ 2020, విజన్ 2047 వంటి వాటి గురించి పుస్తకంలో సత్యేంద్ర వివరించారు. మొత్తం 3 విభాగాలుగా 15 అధ్యాయాల్లో పుస్తకాన్ని రచించారు. చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ కంపెనీల కారణంగా తాను హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం పొందినట్లు సత్యేంద్ర వివరించారు. అవకాశాలను అందిపుచ్చుకుని తాను మేనేజింగ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగినట్లు సత్యేంద్ర తెలిపారు. సత్యేంద్ర స్వస్థలం కాకినాడలి

# ఏపీలోనూ మావోయిస్టుల కలకలం... అల్లూరి జిల్లాలో కాల్పులు

### అల్లూరి జిల్లా ఏజెన్సీలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు

### పోలీసుల కాల్పుల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు, కొనసాగుతున్న గాలింపు: వారం రోజులుగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భారీ కూంబింగ్ ఆపరేషన్



అమరావతి:ఏపీలో నక్సల్ కలకలం రేగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు, పోలీసుల మధ్య కాల్పుల ఘటన చోటుచేసుకుంది. మావోయి స్టుల కదలికలపై అందిన నిర్దిష్ట సమాచా రంతో భద్రతా బలగాలు ఏజెన్సీలో కూంబింగ్ నిర్వహిస్తుండగా ఈ సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే, అల్లూరి జిల్లా పరిధిలోని కాకులమామిడి, కంటారం సమీప అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారు. పోలీసులను గమనించిన మావోయిస్టులు వెంటనే వారిపైకి కాల్పులు ప్రారంభించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది కూడా ప్రతిగా కాల్పులు జరిపారు. ఇరువర్గాల మధ్య కొంతసేపు కాల్పులు కొనసాగిన అనంతరం, మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించుకొని దట్టమైన అడవిలోకి పారిపోయినట్టు తెలుస్తోంది. పరారైన మావోయిస్టుల కోసం పోలీసులు, ప్రత్యేక బలగాలు ఆ ప్రాంతాన్ని జల్లెడ పడుతూ గాలింపును తీవ్రతరం చేశాయి.ఇదిలా ఉండగా, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో గత కొన్నాళ్లుగా మావో యిస్టుల వేట కొనసాగుతోంది. సోమవారం సాయంత్రం బీజాపూర్ జిల్లా పరిధిలోని నడిపల్లి-గల్గామ్ గ్రామాల మధ్య అడవుల్లో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. వెంటనే భద్రతా జవాన్లు ఎదురుకాల్పులు జరపడంతో అక్కడ కూడా ఇరువర్గాల మధ్య ఫైరింగ్ జరిగింది.గత వారం రోజులుగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా వేలాది మంది భద్రతా సిబ్బందితో భారీ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో భాగంగానే కర్రెగుట్టల ప్రాంతంలో ఐదు రోజుల క్రితం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మరణించారు. తాజా ఘటనలతో సరిహద్దు ఏజెన్సీ ప్రాంతాల్లో భద్రతా బలగాలు మరింత అప్రమత్తమై కూంబింగ్‌ను కొనసాగిస్తున్నాయి.

# తాగునీటి సమస్య రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి



చాట్రాయి,

వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం.మంగళవారం నూజివీడు నియోజకవర్గ పరిధిలో చాట్రాయి మండలంలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతి పై మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్య పరిష్కరించాలన్నారు. మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు,మండల అధికారులు సమన్వయంతో పార్టీలకతీతంగా జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. అందరూ కలిసికట్టుగా ఒకే తాటిపై నడుస్తూ జిల్లా మరియు మండలాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా సమష్టి కృషి చేసి బాధ్యతతో పనిచేయాలన్నారు. త్రాగునీటి సమస్యలేకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.చాట్రాయి మండలం అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.మండలంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మండలంలో చేపడుతున్న శ్రీనిధి, బ్యాంకు లింకేజి,వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీ పూర్తి వివరాలు ప్రగతిపై అరా తీశారు. మండల అభివృద్ధి ప్రగతిని అధికారులు వివరించగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని, ఎక్కడైనా నిలుపుదల చేస్తే అందుకు తగిన కారణాలు సంబంధిత పింఛన్ దారునికి జేయాలన్నారు.వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అభివృద్ధి అధికారప్రతినిధి మండలంలో చేపడుతున్న రాయితీలు, పింఛన్లు, ముద్రాలోన్లు తదితర వివరాలు వివరించారు. గృహనిర్మాణ సంస్థ ప్రతినిధి గృహనిర్మాణ పిఎమ్ఎవై అర్బన్ బిఎల్సి, పిఎమ్ఎవై గ్రామీణ్, తదితర అంశాలు వివరించారు. ఎన్, ఆర్, ఇ జి, ఎస్, ఆధ్వర్యంలో మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పనుల వివరాలను జాబ్ కార్డ్, భీమా తదితర అంశాల పై ఆరాతీసి వాటి అమలుపై ఎలాంటి అలసత్వం చేయకూడదని హెచ్చరించారు. మండలంలో చేపడుతున్న రోడ్ల పనులపై , పశువులకు మంచినీటి,ధానా ఏర్పాటుపై ఆరా తీశారు. గతంలో కట్టిన మంచినీటి తొట్టెలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వినియోగించుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం పారిశుధ్యంపై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తుందన్నారు. పంచాయతీ నిధులు రోడ్డు నిర్మాణాలకి ఖర్చు చేయకుండా, త్రాగు నీరు, పారిశుధ్యానికి ఖర్చు చేయాలన్నారు. చెత్త, దోమలతో గ్రామాలు నిండిపోయాయని వాటి నివారణకు, కాలువల నిర్వహణపై శ్రద్ధ చూపాలని మంత్రి అన్నారు. స్మశాన వాటిక నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు, ఆర్డబ్ల్యూఎస్ పై సమీక్షించి నేటికీ చేపడుతున్న పనులపై ఆరా తీశారు. బోర్ వెల్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతీ పంచాయతీలో మెటీరియల్ ఉంచడమే కాకుండా పూర్తి స్థాయిలో రికార్డులు నిర్వహించాలన్నారు. పర్యవేక్షణ లోపం లేకుండా చూడాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పిఆర్, జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కి ప్రత్యేక శిక్షణ కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి దృష్టిలో పెట్టుకొని విద్యుత్ పూర్తి స్థాయిలో అందుబాటులో వుండేలా చూడాలని అధికారులకు సూచించారు.పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్.సి. కార్పొరేషన్, సాంఘిక సంక్షేమ శాఖ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, NREDCAP, పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ , వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ మరియు ఎంపవర్ మెంట్ శాఖల ప్రగతి నివేదికలపై సమీక్షించి వాటి అమలు పై అధికారులు చిత్త శుద్ధితో పని చేయా లన్నారు, వేసవి దృష్ట్యా మంచినీరు, మజ్జిగ, మెడికల్ క్యాం పులు ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ తల్లికి వందనం పథకం అందేలా చూడాలని విద్యా శాఖాధికారినీ ఆదేశించారు.అంగన్వాడీ సెంటర్లలో బాల బాలికలకు బాలామృతం న్యూట్రిషన్ ఫుడ్ సక్రమంగా అందేలా చూడాలని మహిళా, శిశు సంక్షేమాధికారినీ ఆదేశించారు, అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు, అర్హులైన వారికి గృహనిర్మాణము,అర్హులైన ఎస్, సి, బి, సి, మైనారిటీ, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు, వివిధ సంక్షేమ పథకాలు అమలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోదీ పర్యటన జయప్రదం అయ్యేలా కృషి చేయాలి




రాయల్ జర్నలిజంబాపట్ల,ఏప్రిల్ 29 : భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మే 2వ తేదీ అమరావతి పర్యటన సందర్భంగా హాజరయ్యే ప్రజలను సురక్షితంగా తరలించడానికి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులు ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ప్రధానమంత్రి అమరావతి పర్యటన నేపథ్యంలో ప్రజలను తరలించడానికి తీసుకోవలసిన చర్యల పై మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారు లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుంచి 16 వేల మంది ప్రజలను అమరావతి కార్యక్ర మానికి తరలించడానికి తీసుకోవాలన్నారు. జిల్లా నుండి ప్రజలను తరలించడానికి రవాణా సౌకర్యం కోసం 350 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అమరావతి కార్యక్రమానికి వెళ్లే బస్సుల్లో 50 శాతం మంది మహిళలు 50 శాతం పురుషులకు సీట్లు కేటాయించాలని ఆయన చెప్పారు. ప్రజలను తరలించ డానికి ఏర్పాటుచేసిన బస్సులను 1వ తేదీ రాత్రికి అధికారులు కేటాయించిన ప్రాంతాలకు చేరుకో వాలని ఆయన చెప్పారు. గ్రామాల నుండి బస్సులు 2వ తేదీ ఉదయం 9 గంట లకు బయలుదేరే విధంగా అన్ని రకాలు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు సూచిం చారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు మధ్యాహ్నం 12 గంటలకు అమరావతి కి చేరుకో వాలని, అమరావతి కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుం డా బస్ లో మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సహాయకులుగా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. అమరావతి కార్యక్రమానికి తరలి వెళ్లే ప్రజలు తిరిగి వారి గ్రామాలకు వచ్చే వరకు కూడా అధికారులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అమరావతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజన సౌకర్యాలు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, ప్రధానమంత్రి కార్యక్రమా నికి వెళ్లే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకు ండా వెళ్లే మార్గాల,లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమాచారాన్ని తీసుకోవాలని అధికారులకు ఆయన చెప్పారు. జిల్లా నుండి ప్రధానమంత్రి పర్యటనకు వెళ్లే వాహనాలు గుంటూరు కాజా టోల్ ప్లాజా మీదుగా వెస్ట్ బైపాస్, కొండవీటి వాగు, వెలగపూడి పార్కింగ్ ప్రదేశానికి వెళ్లా లని,. జిల్లాలో మే 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయడానికి అధికారు లు చర్యలు తీసుకో వాలని, ఈనెల 30వ తేదీన పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సొమ్మును బ్యాంకులో డ్రా చేసుకొని భద్రపరుచుకోవాలని, పెన్షన్ల పంపిణీలో లోటు పాట్లకు తావు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆయన అధికా రులను ఆదేశించారు. ఈ సమావే శంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, జిల్లా రిజిస్ట్రార్ సాయి తేజ, జిల్లా పౌరస రఫరాల అధికారి విలియమ్స్ , జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మమూరు కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై రైతుల ఆందోళనల

## జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



విజయవాడ,ఏప్రిల్ 29 :%ూఎ% ఛానల్ చివరి భూముల ఆయకట్టు స్థిరీకర ణ కొరకు కొమ్మమూరు మెయిన్ కెనాల్ పై 58 వ %ఎ% పాండ్రపాడు వద్ద ప్రభుత్వం ప్రతిపాదించిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, బాపట్ల, పర్చూరు, సంతనూతలపాడు, చీరాల నియోజకవ ర్గాలకు చెందిన రైతులు విజయవాడలో ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానా యుడు ని కలిశారు. ఈ సమావేశంలో రైతులు తమ అర్జీలో పొందుపరచిన అంశాలను వివరిస్తూ, ఈ స్కీమ్ వల్ల సుమారు లక్ష ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందక రైతాంగం తీవ్ర నష్టాలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు తమ ఆవేదనను వివరిస్తూ, ఈ ప్రాంతం సుభిక్షంగా పంటలు పండించే ఫలవంతమైన వ్యవసాయ క్షేత్రంగా ఉందని, కానీ ఈ స్కీమ్ అమలైతే నీటి కొరత వల్ల రైతుల జీవనోపాధి ప్రమాదంలో పడటమే కాకుండా, స్థానిక ప్రజలు జీవనోపాధి కోసం వలసలకు వెళ్లే దుస్థితి ఏర్పడుతుందని తెలిపారు. “మా పొలాలు ఎడారులుగా మారకుండా, మా కుటుంబాల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ స్కీమ్‌ను ఏకపక్షంగా అమలు చేయకుండా, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసు కోవాలి, అని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.మంత్రి నిమ్మల రామానాయుడు రైతుల ఆందోళనలను శ్రద్ధగా విని, ఖచ్చితంగా అర్జీలో పొందుపరచిన అంశాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. “ఏ రైతుకు నష్టం జరిగే పని ఈ ప్రభుత్వం చేయదు. రైతుల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వారి జీవనోపాధిని కాపాడే దిశగా తగిన చర్యలు తీసుకుంటాం, అని ఆయన భరోసా ఇచ్చారు. రైతులు ఈ సమావేశంలో మంత్రి ఇచ్చిన హామీపై సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేస్తూనే, ప్రభుత్వం నుండి తమ డిమాండ్లపై త్వరితగతిన స్పష్టమైన సమాధానం లభిం చాలని కోరారు. ప్రభుత్వం తమ హక్కులను కాపాడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఐటీ రంగం

## ప్రశ్నార్థకంగా మారిన టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో కంపెనీల మనుగడ: చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



రాయల్ జర్నలిజం,చిత్తూరు,ఏప్రిల్ 29 : )భారత ఆర్థిక వ్యవస్థకు ఊతనిచ్చిన ఐటీ రంగం ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రశ్నార్థకంగా మారిన ఐటీ రంగం స్థితిగతుల పై చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల మంగళవారం ఢిల్లీ నుంచి స్పందించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం అధిరోహణ ఇంజిన్ ఐటీ రంగమన్నారు. ప్రస్తుతం దేశ ఐటి పరిశ్రమ ఇప్పుడు అపూర్వమైన అంతరాయాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టమైన దేశమన్నారు.కుంచిం చుకుపోతున్న క్లయింట్ బడ్జెట్లను ఎదుర్కొంటుందని చెప్పారు. ఆటోమేషన్ వేగవంతం కావడం, భౌగోళిక రాజకీయ హెడ్‌విండ్‌లను తీవ్రతరం చేయడం, ఈ రంగం జెయింట్స్ -ఇన్ఫోసిస్, టిసి, విప్రో - జాగ్రత్త సంకేతాలను జారీ చేయడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.వృద్ధికి పర్యాయపదంగా ఒకసారి, పరిశ్రమ సున్నా వృద్ధి అంచనాలు, స్టాక్ ధరలను తగ్గించడం , విస్తృత నియామకాలను నియంత్రించడం వంటి అంశాలు తిరోగమనాన్ని చూస్తున్నాయని పేర్కొన్నారు.ఒకప్పుడు అభివృద్ధి చెందుతున్న ఈ రంగం ఆశయాల ద్వారా రూపొందించబడిన బెంగళూరు స్కైలైన్, అనిశ్చిత భవిష్యత్తును ప్రతిబింబిస్తుందని, ఈ పరిశ్రమను ఆయన ఓ ఉదాహరణగా తెలియజేశారు.ఇండియా ఐటి సూచిక ఈ సంవత్సరం దాదాపు 20% తగ్గిందని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు,.., సాపేక్షంగా స్థిరమైన నిఫ్టీ 100 కి పూర్తి విరుద్ధంగా, ఈ రంగం స్థితిస్థాపకత పై విశ్వాసాన్ని తగ్గిస్తుందన్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆధ్వర్యంలో సుంకాల లక్ష్యంతో సహా రక్షణాత్మక విధానాల పునరుత్థానం ద్వైపాక్షిక వ్యాపార సంబంధాలను మరింత దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు.తయారీ , రిటైల్ వంటి పరిశ్రమలు బడ్జెట్ కోతలు, ప్రాజెక్ట్ రద్దులతో స్పందించాయనీ.., అయితే ఇది ఒకప్పుడు అనుభవించిన భారతీయ ఐటి సంస్థలు ...,ఈ షిఫ్టులు అనాలోచిత వాతావరణాన్ని ప్రవేశపెట్టాయన్నారు.

**ఏదేమైనా, స్థితిస్థాపకత పాకెట్స్ మిగిలి ఉన్నాయనీ...,**

బ్యాంకింగ్ , ఫైనాన్షియల్ సర్వీసెస్ డొమైన్ సాపేక్ష స్థిరత్వాన్ని ప్రదర్శిస్తూనే ఉందన్నారు. ఇది కొనసాగించే సన్నని థ్రెడ్‌ను అందిస్తుందని ఎంపీ చెప్పారు.ప్రపంచ డిమాండ్ ప్రకృతి దృశ్యం వేగంగా అభివృద్ధి చెందుతోందనీ.., ఐతే ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీలో నైపుణ్యాన్ని కోరుకుంటారన్నారు. కోడింగ్ కోసం బల్క్ మానవశక్తి అవసరం లేదని..,అందువల్ల ఇది వాల్యూమ్-ఆధారిత డెలివరీ మోడల్ నుండి అధిక-విలువ ఆవిష్కరణలో పాతుకుపోయిన వాటి వరకు అభివృద్ధి చెందాలన్నారు. భారతీయుడు ఈ డొమైన్ లేదా రిస్క్ వాడుకలో ఉన్న బలమైన దావాను అమలు చేయాలని సూచించారు. అప్పుడే భారత దేశ ఐటీ రంగం ప్రపంచ నాయకుడిగా తన స్థానాన్ని తిరిగి పొందుతుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల అభిప్రాయ పడ్డారు.

# డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె




రాయల్ జర్నలిజం,బాపట్ల ఏప్రిల్ 29: బాపట్ల జిల్లా వైద్య శాఖలో ఎన్ హెచ్ ఎం క్రింద సిహెచ్వోలుగా పనిచేస్తు గత రెండు సంవత్సరాలుగా జీతభత్యాల విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టి నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాపట్ల డీఎంహెచ్వో కార్యాలయం ఎదురుగా నిరసన చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిహెచ్వోలు గా పనిచేస్తున్న వారు మాట్లాడుతూ ఆరు సంవత్సరాలు దాటిన సిహెచ్ ఓల ను క్రమబద్ధీకరించాలి, ఎన్ హెచ్ ఎం లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ప్రతి నెల సాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం ఐదు శాతం ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ఆర్థికమైన, ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలి. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతంగా నిరసన లు కొనసాగిస్తామని సిహెచ్వోలు గా పనిచేస్తున్న వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వీర ప్రతాప్, త్రినయని, ఎస్ ఎన్ రాజు, రాజా కృపా నిధి రత్నకుమారి, జిల్లా నలుమూలల నుండి సిహెచ్వోలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో బ్యాగు మర్చిపోయిన ప్రయాణికుడు.. ఆ తర్వాత ఏం జరిగిందంటే..



హైదరాబాద్: టీజీఎస్‌ఆర్టీసీ కండక్టర్ వెంకటేశ్వర్లు మానవత్వం చాటుకున్నారు. బస్సులో పోగొట్టుకున్న రూ.13 లక్షల విలువగల బంగారు, వెండి ఆభరణాలు, నగదుతో కూడిన బ్యాగును ప్రయాణికుడికి అందజేసి తన నిజాయితీని నిరూపించుకున్నారు. ఉదారత చాటుకున్న అచ్చంపేట డిపోనకు చెందిన వెంకటేశ్వర్లును టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్ లో సోమవారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ఆయనను సన్మానించి.. ప్రశంసాపత్రాన్ని అందజేశారు.అచ్చంపేట-హైదరాబాద్ రూట్ టీజీఎస్‌ఆర్టీసీ బస్సులో ఈ నెల 26న కండక్టర్ వెంకటేశ్వర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఎంజీబీఎస్ కు చేరుకోగానే బస్సులో ఒక బ్యాగ్ ను ప్రయాణికుడు మరచిపోయినట్లు కండక్టర్ గుర్తించారు. బ్యాగును తెరిచి చూడగా అందులో బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు, పలు సర్టిఫికెట్లు ఉన్నాయి. వెంటనే ఈ విషయాన్ని అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్‌కు ఫోన్‌లో కండక్టర్ సమాచారం అందించారు. బ్యాగ్ ను ఎంజీబీఎస్ లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో అప్పగించాలని డీఎం సూచించారు.ఇంతలోనే అనిల్ కుమార్ అనే ప్రయాణికుడు డీఎంకి ఫోన్ చేసి బస్సులో బ్యాగును మరచిపోయినట్లు చెప్పారు. కందుకూర్‌లో బస్సు ఎక్కి సీబీఎస్ లో దిగి కాచిగూడకు వెళ్లిపోయానని పేర్కొన్నారు. ఎంజీబీఎస్‌లోని స్టేషన్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లాలని డీఎం సూచించారు.టీజీఎస్‌ఆర్టీసీ అధికారులు వివరాలను పరిశీలించి.. బ్యాగును ప్రయాణికుడు అనిల్ కుమార్‌కు అందజేశారు. అందులో 14 తులాల బంగారు, 10 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.14,800 నగదు, తన కుమారుడి బర్త్ సర్టిఫికెట్, తన విద్యార్హత ధ్రువపత్రాలు ఉన్నాయి.విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించి రూ.13 లక్షల విలువైన ఆభరణాలతో కూడిన బ్యాగును ప్రయాణికుడికి అందజేసిన కండక్టర్ వెంకటేశ్వర్లు ను సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అభినందించారు. సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే 'ఎక్స్ట్రా మైల్' దిశగా సమాజంలో ఆర్టీసీ సిబ్బంది ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముని శేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తుల కోసం 'ఆర్‌ఎఫ్‌ఐడీ' విధానం.. ఇకపై పాదరక్షల విషయంలో నో టెన్షన్

అమరావతి : తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పాదరక్షల సమస్యను పరిష్కరించేందుకు టీటీడీ నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆర్‌ఎఫ్‌ఐడీ ట్యాగ్ విధానంతో చెప్పులను భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేసింది. ఏటీసీ వద్ద ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ విధానానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. త్వరలోనే మిగిలిన కేంద్రాల్లోనూ ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ నూతన విధానంతో భక్తుల పాదరక్షల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.తిరుమల శ్రీవారి దర్శనానికి దేశ, విదేశాల నుంచి భక్తులు నిత్యం వేలాదిమంది తరలివస్తుంటారు. అయితే భక్తులు దర్శనానికి వెళ్లే సమయంలో ప్రధానంగా పాదరక్షలు (చెప్పుల) విషయంలో ఇబ్బందిపడుతున్నారు. కొందరు భక్తులు పాదరక్షలు లేకుండా నడవలేని పరిస్థితు ఉందంటున్నారు.. దీనికి తోడు ఇప్పుడు వేసవి కాలం కావడంతో చెప్పులు లేకుండా నడవలేని పరిస్థితి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీని కోసం టీటీడీ భక్తులు కాళ్లు కాలకుండా కూల్ పెయింట్‌తో పాటుగా చలువ పందిళ్లు వంటివి ఏర్పాటు చేస్తోంది. అయినా సరే కొందరు భక్తులు పాదరక్షల విషయంలో ఇబ్బందిపడు తున్నారు.. ఇటీవల ఇద్దరు భక్తులు చెప్పులతో క్యూలైన్‌లోకి వచ్చిన ఘటన కలకలం రేపింది. ఈ పరిణామాలతో తిరుమలకు వచ్చే భక్తుల పాదరక్షలకు సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. ఈ సమస్యకు చెక్ పెట్టింది.భక్తులు పాదరక్షలు భద్రపరుచుకొనే విషయంలో కలుగుతున్న అసౌకర్యాన్ని గుర్తించి.. టీటీడీ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. 'తిరుమలలోని లగేజీ సెంటర్లలో అమలు చేస్తున్న ఆర్‌ఎఫ్‌ఐడీ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) విధానాన్ని ఇక్కడా అనుసరించాలి' అని టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి నిర్ణయిం చారు. ఈ సరికొత్త విధానాన్ని తిరుమలలో ఉన్న ఏటీసీ సమీపంలోని పాదరక్షల కేంద్రంలో దీన్ని ప్రయోగాత్మకంగా అమలులోకి తీసుకొచ్చింది టీటీడీ. ఈ ఆర్‌ఎఫ్‌ఐడీ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) విధానంలో భక్తుడి ఫొటో, మొబైల్ నంబరు తీసుకుని రసీదు ఇస్తారు.. భక్తులకు సంబంధిం చిన పాదరక్షలను ఆర్‌ఎఫ్‌ఐడీ ట్యాగ్ ఉన్న బ్యాగ్‌లో వేసి భద్రపరుస్తున్నా రు. ఈ మేరకు భక్తుడు దర్శనం అయ్యాక వచ్చి రసీదు చూపిస్తే స్కాన్ చేసి ఏ వరుసలో ఏ ర్యాక్‌లో చెప్పులు ఉన్నాయో సులువుగా గుర్తించి అందజేస్తున్నారు. ఈ సరికొత్త విధానంపై భక్తుల అభిప్రాయం సేకరిం చగా.. 98 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే మిగిలిన నాలుగు కేంద్రాల్లో అమల్లోకి తెస్తామన్నారు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి. ఈ సరికొత్త విధానంతో తిరుమలకు వచ్చే భక్తులు పాదరక్షలకు సంబంధించిన సమస్యకు ఇక చెక్ పడినట్లే అంటున్నారు.

# హైదరాబాద్-విజయవాడ హైవే విస్తరణ.. 6 లైన్లుగా రహదారి, డీపీఆర్‌పై కీలక అప్డేట్



అమరావతి : హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరించేందుకు చకచకా వేగంగా చర్యలు చేపడుతోంది. 265 కిలోమీటర్ల మేర రూ.5,300 కోట్ల అంచనాతో మే నెలాఖరుకు డీపీఆర్ సిద్ధం కానుంది. గతంలోనే భూసేకరణ పూర్తి కాగా.. సాంకేతిక అధ్యయనం కోసం భోపాల్ సంస్థతో ఎన్‌హెచ్‌ఏఐ సంప్రదింపులు జరుపుతోంది. దండు మల్కాపూర్ నుండి ఏపీలోని గొల్లపూడి వరకు విస్తరణలో అండర్ పాస్‌లు, ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవే తొలి స్థానంలో ఉంటుంది. ప్రస్తుతం ఈ రహదారిపై రోజుకు 50 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని గణాంకాలు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ హైవే నాలుగు వరుసలుగా ఉండగా.. వాహనాల రద్దీతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఆరు లేన్లుగా విస్తరించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వేగంగా చర్యలు చేపడుతోంది.దాదాపు 265 కిలోమీటర్ల మేర హైవే విస్తరణ జరగనుండగా.. ఒక్కో కిలోమీటరుకు సుమారు రూ.20 కోట్ల చొప్పున మొత్తం రూ.5,300 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు యొక్క సమగ్ర ప్రాజెక్టు నివేదిక ని మే నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం, జూన్ మొదటి వారంలోనే విస్తరణ పనులకు అవసరమైన అన్ని అనుమతులను పొందాలని యోచిస్తోంది. ఈ క్రమంలో డీపీఆర్ తయారీ బాధ్యతను దక్కించుకున్న భోపాల్‌కు చెందిన సంస్థతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆరు లేన్ల విస్తరణకు సరిపడా భూమిని గతంలోనే సేకరించటంతో ప్రస్తుతం భూసేకరణ ప్రక్రియ ఉండదు. అయితే రహదారి విస్తరణకు సంబంధించిన సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధ్యయనం చేయాల్సి ఉంది. ఈ సాంకేతిక అధ్యయనం కోసమే డీపీఆర్ రూపొందించనున్నారు. హైదరా బాద్ శివారులోని దండు మల్కాపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని గొల్లపూడి వరకు దాదాపు 265 కిలోమీటర్ల మేర ఈ రహదారి ఆరు లేన్లుగా అభివృద్ధి చెందనుంది. ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా కొన్ని చోట్ల వెహికల్ అండర్ పాస్‌లు , రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, కొత్త బ్రిడ్జిలు నిర్మించను న్నారు. ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దులోని రామాపురం క్రాస్ రోడ్డు వద్ద ప్రస్తుతం ఉన్న ఓపెన్ జంక్షన్ ప్రమాదకరంగా మారినందున అక్కడ ఒక వెహికల్ అండర్ పాస్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రాంతంలో సిమెంటు ఫ్యాక్టరీలు ఎక్కువగా ఉండటం వల్ల లారీలు అధికంగా తిరుగుతుంటాయి.అంతేకాకుండా రామాపురం సమీపంలో ప్రవహిస్తున్న పాలేరువాగుపై ఉన్న బ్రిడ్జి ఇటీవల వర్షాలకు దెబ్బతినగా మరమ్మతులు చేశారు. అయితే, భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా దాని పక్కనే ఒక కొత్త బ్రిడ్జిని నిర్మించాలని అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రధానమైన వాటితో పాటు, మిగిలిన ప్రాంతాల్లో ఎక్కడెక్కడ వెహికల్ అండర్ పాస్‌లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఈ విస్తరణ పూర్తయితే ప్రయాణం మరింత సురక్షితంగా, వేగంగా సాగుతుందని అధికారులు భావిస్తున్నారు.

# లంచం డబ్బులు ఇలా కూడా తీసుకుంటారా..?



హైదరాబాద్: హైదరాబాద్ శామీర్‌పేట ఎస్సై పరశురాం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కాడు. నూనె డబ్బాల చోరీ కేసులో నిందితుడిని తప్పించేందుకు లంచం డిమాండ్ చేయగా.. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఎస్సై అతితెలివితో డబ్బును చెత్తబుట్టలో వేయమని చెప్పగా.. బాధితుడు అలాగే చేశాడు. అనంతరం ఎస్సై డబ్బులు తీసుకొని లెక్కిస్తుండగా రంగంలోకి దిగిన ఏసీబీ అ ది, కా ం ు ల ు రె డ్ వ్యాం డె డ్ గా పట్టుకున్నారు.తెలంగాణ పోలీసులు దేశంలోనే ది బెస్ట్ అంటూ ప్రభుత్వం చెబుతుంటే.. కొందరు పోలీసులు మాత్రం డిపార్ట్‌మెంట్ పరువు తీస్తున్నారు. తమ చర్యలు, చేష్టలతో పోలీసు శాఖ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారు. స్టేషన్లలో లంచం లేకుండా పనులు జరగడం లేదు. డబ్బులిస్తే.. కేసును తారుమారు చేస్తున్నారు. లంచం తీసుకోవడానికి కొత్త మార్గాలు అన్వేషిస్తూ.. ఇలా కూడా లంచం తీసుకుంటారా? అనే విధంగా వారి చర్యలు ఉంటున్నాయి. తాజాగా.. శామీర్‌పేట ఎస్సై ఎం.పరశురాం అతి తెలివితో లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కయ్యాడు. పోలీస్ కేసు నుంచి తప్పించేందుకు రూ.2.22 లక్షల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు.వివరాల్లోకి వెళితే.. ఈ నెల 15న శామీర్‌పేట పరిధిలో జరిగిన రూ.2.42 లక్షల విలువైన నూనె డబ్బాల చోరీ కేసులో సూర్య, అఖిలేష్ అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఈ దొంగిలించిన నూనె డబ్బాలను కొనుగోలు చేసిన మరో వ్యక్తిని ఎస్సై పరశురాం విచారణకు పిలిపించాడు. కేసు నుండి తప్పించాలంటే రూ.2 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. భయపడిన బాధితుడు మరుసటి రోజే ఎస్సై కారులో రూ.2 లక్షలు ఉంచాడు. ఆ తర్వాత కూడా ఎస్సై వేధింపులు కొనసాగించాడు. ఇచ్చిన డబ్బు తక్కువగా ఉందని మరో రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా.. చివరకు రూ.22 వేలకు అంగీకరించాడు. విసిగిపోయిన బాధితుడు ఈ నెల 23న ఏసీబీకి ఫిర్యాదు చేశాడు.ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో సోమవారం మధ్యాహ్నం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ వద్ద కాపు కాశారు. బాధితుడిని డబ్బుతో లోపలికి పంపగా.. ఎస్సై పరశురాం ఆ డబ్బును టేబుల్ పక్కన ఉన్న చెత్త డబ్బాలో వేయమని చెప్పాడు. బాధితుడు అలా చేసి బయటకు వెళ్లగానే.. డబ్బును తీసి లెక్కిస్తున్న ఎస్సైని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకు న్నారు. లంచం డబ్బును స్వాధీనం చేసుకొని..ఎస్సై పరశురాంను రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన పోలీస్ శాఖలో కొందరు అధికారుల అవినీతిని మరోసారి బహిర్గతం చేసింది.

# అనంతపురంలో 'అమ్మ రాజీనామా' కథ.. 'పాపకు ఏమీ కాని ఓ తల్లి' లేఖ



అమరావతి: అనంతపురంలో ఓ హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ తల్లి తన పసిపాపను రోడ్డు పక్కన వదిలేసి వెళ్లిపోయింది. అమ్మగా తన బాధ్యతను నిర్వర్తించలేకపో తున్నానని, బిడ్డకు మంచి జీవితం ఇవ్వలేనని లేఖ రాసింది. ఆ లేఖలో తన ఆవేదనను వ్యక్తం చేస్తూ, బిడ్డను కాపాడమని వేడుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆ తల్లి ఎవరు? ఎందుకు అలా చేయాల్సి వచ్చింది?అమ్మ రాజీనామా.. ఇది ఒక సినిమా పేరు.. కానీ రియల్ లైఫ్‌లోనూ ఓ తల్లి అమ్మ పదవికి రాజీనామా చేసింది. కొన్ని అనివార్య కారణాలతోనే అమ్మ పదవికి న్యాయం చేయలేకపోతున్నానని.. పొత్తిళ్లలో ఉండాల్సిన తన పసిపాపను తీసుకెళ్లి రోడ్డు పక్కన వదిలేసింది. శిశువుకు చక్కగా స్నానం చేయించి ఓ బేబీ బెడ్‌లో పడుకోబెట్టి రోడ్డు పక్కన ఉంచింది. తాను అమ్మ పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ఓ లేఖను రాసి.. అందులో తన పాపను రోడ్డుపై ఎందుకు అలా అనాథగా వదిలి వెళ్లాల్సి వచ్చిందో వివరించింది. ఆ లేఖలో చివరిగా రాసిన ఐదు పదాలు ఎమోషనల్‌గా ఉన్నాయి.అనంతపురంలోని విజయనగరం కాలనీ అది.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుపు విని అక్కడికి వెళ్లిన స్థానికులు చిన్నారిని అక్కున చేర్చుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు పాపను తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చారు.. ఆ తర్వాత ఐసీడీఎస్ అధికారులు అక్కడికి వచ్చారు. చిన్నారిని తమ సంరక్షణలో ఉంచేందుకు తీసుకెళ్లారు. అయితే శిశువు దగ్గర తల్లిదండ్రులు రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.ఆ లేఖలో.. 'ప్రియమైన మేడం, సార్ గారికి నా నమస్కరాలు.. నా కూతుర్ని నేను పోషించలేను.. మీరే నా కూతురికి ఒక మంచి జీవితం ఇవ్వాలని కోరుకుంటూ.. మీ దగ్గర వదిలి వెళ్లిపోతున్నాను. తన జీవితం బాగుండాలి.. తనని మీరే బాగా చూసుకోవాలని వేడుకుంటున్నాను. నేను చనిపోతున్నాను. నా కూతుర్ని బాగా చూసుకోండి సార్ ప్లీజ్.. ఒక తల్లిగా నా ఆవేదన.. పాపకి ఏమీ కాని ఓ తల్లి' అంటూ ఓ నోట్‌ను ఆ చిన్నారి పాప పక్కనే వదిలేసి వెళ్లారు. పాపను రోడ్డు పక్కన వదిలేసి ఈ లేఖ ఉంచింది ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. దగ్గరలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించే పనిలో ఉన్నారు. అలాగే అనంతపురం పోలీసులు పాప గురించి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికుల్ని అడిగి తెలుసుకుంటున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# మే పుష్పం ముందే వికసించింది.. మన్యం గిరుల్లో పూసే ఈ పుష్పాల ప్రత్యేకత ఏంటో మీకు తెలుసా!



అమరావతి : అల్లూరి మన్యం గిరుల్లో ఈ అరుదైన పుష్పం ముందే పూచింది. చూడ చక్కటి వర్ణం, ఆకారంతో ఈ పూలు అందరినీ ఆకర్శిస్తున్నాయి. తన ప్రత్యేక ఆకారంతో తెగ ముద్దొస్తున్నాయి. ఈ సీజన్లో ముందే అతిథిగా వచ్చిన ఆ పూలను అందరూ ఆసక్తిగా తిలకిస్తున్నారు. అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో మే ఫ్లవర్స్ జనాలను కనువిందు చేస్తున్నాయి. ప్రతి ఏటా మే నెలలో పూచే ఈ పూలను మే ఫ్లవర్స్ అని పిలుస్తారు. ఏడాదంతా ఈ పూలు కనిపించవు. సంవత్సరంలో ఒకసారి మాత్రమే అతిథిలా వచ్చి ఆకర్షిస్తాయి. గుబురుగా బంతి ఆకారంలో ఎర్రటి వర్ణంతో అందరినీ ఆకట్టుకుంటాయి.ఈ పూలు ఏడాదికి ఒకసారి మాత్రమే పూస్తాయి కాబట్టి వాటి రాక కోసం జనాలు ఎంతో ఆత్రుతగా వేచి చూస్తూ ఉంటారు. బంతి, చామంతి, గులాబి, కనకాంబరం, లిల్లి.. ఇలా ఎన్ని పూలు పెరట్లో పూచినా.. మే నెలలో పూచే ఈ అరుదైన పుష్పాల ఉంటే మాత్రం ఆ లుక్కే వేరు. కోవిడ్ తర్వాత ఈ పువ్వులు మరింత ప్రాచుర్యంలోకి వచ్చాయి. ఎందుకంటే ఈ పూలను చూసిన చిన్నారులు సరదాగా కరోనా వైరస్ పువ్వులని పిలుస్తున్నారు. ఎందుకంటే ఈ పూల ఆకారం. కొవిడ్ వైరస్ ఆకారంలో సరిపోలి ఉంటాయి. మే పూలు స్కాడొక్సస్ మల్టీ ఫ్లోరస్ జాతికి చెందినవి. ఇవి ఆఫ్రికా, సౌదీ అరేబియా, ఆంధ్ర ప్రాంతాల్లో కనిపిస్తుంటాయి. బ్లడ్ లిల్లీ, బాల్ లిల్లీ, ఫైర్ బాల్ లిల్లీ అని అనే పేర్లతో కూడా ఈ పూలను పిలుస్తుంటారు. భారతదేశంలో ఇక్కడి వాతావరణ పరిస్థితుల బట్టి మే నెలలో ఈ పుష్పం విరబూస్తూ ఉంటుంది. అందుకే దీనికి మే ఫ్లవర్ అని పిలుస్తుంటారు.అయితే వాస్తవానికి మేలోనే ఈ పుష్పం విరబూయాల్సి ఉన్న ఉష్ణోగ్రతలో వాతావరణ పరిస్థితులను బట్టి.. కొన్నిచోట్ల ఏప్రిల్ లోను మరి కొన్నిచోట్ల ఆలస్యంగా కూడా విరబూస్తూ ఉంటాయి. అయితే ఈ పూలు ఒకసారి వచ్చి వెళ్లిన తర్వాత మళ్లీ పలకరించేందుకు ఏడాది వరకు వేచి చూడాల్సి వస్తుంది. అందుకే ఈ అరుదైన పుష్పం రాక కోసం అందరూ ఆతృతగా ఎదురు చూస్తూ ఉంటారు.

# అమరావతికే పట్టం.. చట్టబద్ధతకు పక్కాగా అడుగులు.. సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు..



అమరావతి : అమరావతి విషయంలో గతంలో జరిగిన పొరపాట్లు రిపీట్ కాకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసైడ్ అయ్యారు.. అందుకోసం పక్కాగా అడుగులు వేస్తున్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం..అమరావతిని పక్కన పెట్టి మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. దీంతో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు ఉద్యమబాట పట్టాల్సిన పరిస్థితి వచ్చింది. అందువల్ల ఇకపై అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు స్పష్టం చేశారు.

**అభివృద్ధి అవసరాల మేరకే తదుపరి భూ సమీకరణ**

రాజధాని భూసమీకరణపై కూడా రైతుల అనుమానాలకు క్లారిటీ ఇచ్చారు చంద్రబాబు. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని.. అభివృద్ధి అవసరాల మేరకే తదుపరి భూ సమీకరణ ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం ఇస్తున్న కౌలుతో అవసరాలు తీరడం లేదని రైతులకు మరింత సాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

**భవిష్యత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు**

రైతులతో భేటీలో అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయంపై కూడా చంద్రబాబు చర్చించారు. భవిష్యత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగరం తరహాలో అమరావతి అభివృద్ధి చెందాలంటే నగరం విశాలంగా ఉండాలన్నారు. నగరానికి పెట్టుబడులు, అంతర్జాతీయ విమానాశ్రయం ఉంటే కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. చంద్రబాబు వివరణతో సంతృప్తి చెందామంటున్నారు.. రాజధాని రైతులు.రాజధాని పనులపై ఓ వైపు భూములిచ్చిన రైతులకు భరోసా ఇస్తూనే మరోవైపు ప్రధాని మోదీ పర్యటనకు అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తోంది ఏపీ ప్రభుత్వం. ప్రధాని పర్యటనపై ఎన్డీఏ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ముఖ్య మంత్రి చంద్రబాబు. మోదీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దామని..రాజధాని పునర్నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి ఇద్దామని చెప్పారు.

# ఏపీలో వారందరి పింఛన్‌లు కట్.. అమ్మో అంతమంది ఉన్నారా!



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయితే దివ్యాంగుల కేటగిరీకి సంబంధించి తనిఖీల్లో పింఛన్లలో భారీ అవకతవకలు వెలుగుచూశాయి. నెలకు రూ.6 వేల పింఛను పొందుతున్న వారిలో చాలామంది అనర్హులుగా గుర్తించారు. ఇప్పటివరకు 3 లక్షల మందికి పరీక్షలు చేయగా, 65 వేల మంది అనర్హులుగా తేలారు. గత ప్రభుత్వంలో సదరం సర్టిఫికెట్లలో తప్పులు జరిగాయని అధికారులు గుర్తించారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లకు సంబంధించి ప్రభుత్వం తనిఖీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే రాష్ట్రంలో దివ్యాంగుల కేటగిరిలో ఇస్తున్న పింఛన్లలో భారీగా అవకతవకలు జరుగుతున్నా యని తేలింది. అయితే నెలకు రూ.6 వేల పింఛను పొందుతున్న వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారని గుర్తించినట్లు తెలుస్తోంది. గతంలో రూ.15 వేల పింఛను పొందే వారిలో కూడా ఇలాగే అనర్హులను గుర్తించి తొలగించారు. ఇప్పుడు రూ.6 వేల పింఛను పొందే వారి జాబితాను కూడా పరిశీలిస్తున్నారు. ఆరోగ్య శాఖ, సెర్ప్ అధికారులు కలిసి ఫిబ్రవరి నుంచి దివ్యాంగులకు మళ్లీ వైకల్య నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఇప్పటివరకు 3 లక్షల మందికి పరీక్షలు చేయగా, అందులో 65 వేల మంది అనర్హులుగా తేలినట్లు సమాచారం.రాష్ట్రంలో వైకల్యం ఉన్నవారికి ప్రభుత్వం నెలకు రూ.6 వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద అందిస్తున్నసంగతి తెలిసిందే. ఐదు రకాల వైకల్యాలు ఉన్నవారికి ఈ పింఛను అందజేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 8 లక్షల మంది దివ్యాంగులు ఈ పింఛను పొందుతున్నారు. ప్రభుత్వం లబ్ధిదారులను ఆసుపత్రులకు పిలిచి పరీక్షలు చేయిస్తోంది. వీరిలో సగం మందికి ఆర్థో సమస్యలు ఉన్నాయి.. మిగిలిన వారికి ఈఎన్‌టీ, కంటి చూపు లోపం, మానసిక సమస్యలు ఉన్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఎక్కువ మంది అనర్హులు ఉన్నట్లు గుర్తించారు. ఆర్థో, మానసిక, ఈఎన్‌టీ సమస్యలున్న వారికి నవంబరు లేదా డిసెంబరు వరకు వైద్య పరీక్షలు చేసే అవకాశం ఉంది. గతంలో రూ.15 వేల పింఛను పొందే వారిలో 7,256 మంది అనర్హులుగా తేలారు. ఇది మొత్తం 24,091 మందిలో జరిగింది. మిగిలిన 70% మందిలో 31.29% మంది మాత్రమే రూ.6 వేల పింఛనుకు అర్హులని తేల్చారు.గత ప్రభుత్వంలో డాక్టర్లు ఇచ్చిన సదరం సర్టిఫికెట్లలో చాలా తప్పులు జరిగాయని అధికారులు గుర్తించారు. నిర్ణీత ప్రమాణాల ప్రకారం వైకల్యం లేకున్నా ఉన్నట్లు నిర్ధారించారు. కొంతమందికి 30% వైకల్యం ఉంటే.. వారికి 40%, ఆపైన ఉన్నట్లు నమోదు చేయడంతో రూ.6 వేల పింఛన్ పొందేందుకు అర్హత లభించింది అంటున్నారు అధికారులు. అంటే కొందరికి తక్కువ వైకల్యం ఉన్నా ఎక్కువ ఉన్నట్లు చూపించి పింఛను పొందేందుకు అర్హులుగా చేశారు.రాష్ట్రంలో కొత్తగా దివ్యాంగ పింఛను కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఈ నెల మొదటి వారం నుంచి సదరం ద్వారా వైద్య పరీక్షలు చేస్తున్నారు. అయితే గతంలో కంటే ఆసుపత్రుల సంఖ్యను తగ్గించారు.. దీనివల్ల స్లాట్ బుకింగ్ కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. ఇప్పుడు రూ.6 వేల పింఛను పొందే వారికి కూడా మళ్లీ వైకల్య పరీక్షలు చేస్తుండటంతో వైద్యుల కొరత ఉందంటున్నారు. ఈ కారణంగా కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు ఇబ్బంది పడుతున్నారు.

# ఇకపై మహిళలకు నో టెన్షన్.. ఈ ఒక్క రెడ్ బటన్ నొక్కితే అలాంటి వారికి మోత మోగాల్సిందే.. తొలిసారిగా..




అమరావతి : నేరాలను నియంత్రణతోపాటు మహిళల భద్రత కోసం తమిళనాడు పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చెన్నైలో రెడ్ బటన్ రోబోటిక్ కాప్ అనే కొత్త భద్రతా పరికరాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఈ కొత్త పరికరం ప్రత్యేకంగా మహిళల భద్రతను నిర్ధారిస్తుందని, అపత్కర సమయాల్లో వారికి అండగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గ్రేటర్ చెన్నై పోలీసులు నగరంలోని 200 ప్రదేశాలలో రెడ్ బటన్ రోబోటిక్ కాప్ అనే కొత్త పరికరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. చెన్నై లాంటి నగరాలతోపాటు దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు, నేరాలు జరుగుతూనే ఉన్నాయి. నిర్భయా లాంటి చట్టాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. కామాంధులు రెచ్చిపోతున్నారు.. ఇలాంటి తరుణంలో చెన్నై మెట్రోపాలిటన్ పోలీసులు ఈ సరికొత్త ఆవిష్కరణతో నేరాలను నియంత్రించేందుకు సాంకేతికను వినియోగించాలని నిర్ణయించారు. తమిళనాడు రాజధాని చెన్నైలో రెడ్ బటన్ రోబోటిక్ కాప్ భద్రతా పరికరంతో నగరంలో మహిళలకు అభయమిచ్చేలా.. అలాగే లా అండ్ ఆర్డర్ వ్యవస్థను పటిష్టంగా మార్చేందుకు చర్యలు తీసుకున్నారు.

**త్వరలోనే అందుబాటులోకి 'రెడ్ బటన్ - రోబోటిక్ కాప్'..**

ఈ రెడ్ బటన్ రోబోటిక్ కాప్ జూన్ 2025 నుండి చెన్నైలోని 200 ప్రదేశాలలో ఏర్పాటు చేయబడుతోంది. ఈ రెడ్ బటన్ రోబోటిక్ కాప్ బటన్‌ను రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్‌లు, షాపింగ్ మాల్స్, ప్రార్థనా స్థలాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, పార్కులు వంటి చెన్నైలోని కీలక ప్రదేశాలలో ఏర్పాటు చేయనున్నారు.ఆపదలో ఉన్న వ్యక్తులు లేదా వారికి దగ్గరగా ఉన్నవారు ఈ రెడ్ బటన్ %-% రోబోటిక్ కాప్ పరికరంలో ఏర్పాటు చేసిన ఎరుపు బటన్‌ను నొక్కితే.. వెంటనే పోలీసులకు కాల్ కనెక్ట్ అవుతుంది.. అంతేకాకుండా సమీపంలోని వారికి హెచ్చరిక లాంటి (అలారం) సౌండ్ వినిపిస్తుంది.. అంతేకాకుండా వీడియో కాల్ ద్వారా పోలీసు కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు.అదనంగా, పెట్రోలింగ్ వాహనాలు సంఘటనా స్థలానికి నిమిషాల వ్యవధిలోనే చేరుకుంటాయని మెట్రోపాలిటన్ పోలీసులు పేర్కొన్నారు. 24 గంటలూ పనిచేయ గల ఈ భద్రతా పరికరం, రోడ్డులోని అన్ని ప్రాంతాలను 360 డిగ్రీల కోణంలో కవర్ చేసే ప్రత్యేకతను కలిగి ఉంది.చెన్నై నగర పోలీసు కమిషనర్ ఎ. అరుణ్ మాట్లాడుతూ, “మహిళలు, ప్రజల భద్రత కోసం మేము అనేక చర్యలు తీసుకున్నాము. ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలలో లేదా నేర సంఘటనలు జరిగే ప్రదేశాలలో రెడ్-బటన్ రోబోటిక్ కాప్ అనే పరికరాన్ని ఏర్పాటు చేస్తాము. ఈ పరికరం మహిళల భద్రతకు ఎంతో సహాయపడుతుంది” అని అన్నారు.

# పాకిస్తాన్‌కే వెళ్లిపోండి.. కాంగ్రెస్ నేతలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫైర్..



అమరావతి : మన దేశంలో పుట్టి.. మన దేశంలో ఉంటూ.. కొందరు పాకిస్తాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారు. అలాంటి వాళ్ల సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నట్టు.. అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.. పహల్గామ్ ఘటనపై కొందరు స్పందిస్తున్న తీరుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పహల్గామ్ అమరులకు జనసేన నివాళులు అర్పించింది. ఉగ్రదాడి మృతులకు పవన్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదని.. కొందరు ఇండియాలో ఉండి పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నారు. పాకిస్తాన్‌ను ప్రేమించేవాళ్లు ఆ దేశానికి వెళ్లిపోవచ్చంటూ పవన్ సూచించారు. ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకేలా స్పందించాలని.. కశ్మీర్ భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదంటూ పవన్ చెప్పారు. కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారంటూ పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సెక్యులరిజం పేరుతో కొందరు సౌత్ కాంగ్రెస్ నేతలు పాక్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్నారు..

పాకిస్తాన్‌తో యుద్ధం రావచ్చు, రాకపోవచ్చు..

పాకిస్తాన్‌తో యుద్ధం రావచ్చు, రాకపోవచ్చు.. కానీ అందరూ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవడానికైనా సిద్ధం కావాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. అతి మంచితనం చూపిస్తే ఇంటికొచ్చి కాల్చేస్తారన్నారు. భారతదేశంలో దాడి జరిగినప్పుడు సెక్యులరిజం అంటూ కాంగ్రెస్ నాటకాలు వేస్తే అంగీకరించేదిలేదన్నారు. మతం ప్రాతిపదికన చంపుతాం అంటే చూస్తూ ఊరుకోమంటూ పవన్ పేర్కొన్నారు.

మధుసూదన్ కుటుంబానికి జనసేన రూ.50 లక్షల ఆర్థిక సాయం..

టెర్రరిస్ట్ ఘాతుకానికి బలైన మధుసూదన్ కుటుంబ సభ్యులకు జనసేన తరపున 50 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ఎలాంటి అవసరాలకైనా జనసేన సిద్ధంగా ఉందన్నారు. సింగపూర్లో అగ్ని ప్రమాదంలో గాయపడ్డ తన కుమారుడికి ఇప్పుడు అర్ధరాత్రి మేడపై నుంచి పడిపోతున్నట్టు కలలు వస్తున్నాయని..అలాంటిది మధుసూదన్ పిల్లలకు ఎలాంటి ట్రామా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

# India's grand rewrite of communication order

The WAVES summit will drive the country's creative economy through intellectual property creation and develop its M&E infrastructure. It will also help build the industry's capacity to create a skilled workforce for global needs As the final countdown to the WAVES Audio Visual & Entertainment Summit draws near, the moot question remains: how will the global communication ecosystem respond to the vision, challenges, and opportunities unleashed by the four-day summit in Mumbai from 1 May? More than just another gathering, WAVES is a seismic shift. It promises to reorient the way we understand, design, and deliver the future of media and entertainment (M&E). With an architecture built around inclusivity, imagination, and integrated diplomacy, the summit is poised to be a landmark "Communication Moment" for the world.Through its immersive curation of threads, themes, ideas, and tools, WAVES will redraw the boundaries of what M&E can mean in an era marked by disruption and reinvention.At the heart of this transformation lies a compelling proposition: that the summit is not merely about showcasing creativity — it is about systematising it. The real takeaway from WAVES 2025 is not just the exchange of ideas, but the articulation of a futuristic communication order — one that interweaves Commerce, Creativity, Content, and Culture into a coherent, collaborative, and globally relevant vision.From the outset, WAVES has been propelled by an unflinching commitment to innovation and ideation. As the inaugural edition, it places "Communication First" not just as a slogan but as an organising principle. For perhaps the first time, a summit in the M&E space has been imagined as a "Communication Mahakumbh", where continuity meets disruption, and heritage is re-engineered through innovation.The four identified pillars of WAVES — Broadcast & Infotainment, AVGC-XR, Digital Media, and Films — each distinct in their scope, nevertheless converge powerfully in intent and deliverables. Together, they represent a conscious synthesis of old and new, traditional mediums and emerging technologies, global ambitions and local identities.What sets WAVES apart is its ability to harmonise these forces into a dynamic, composite framework. In doing so, it sketches the contours of a new communication order — one led by India, but built for the world. The catalytic force behind this vision has been the launch of Create in India: Season I, an initiative that has electrified the industry with its participatory energy and collaborative ethos.It has thrown open the doors to storytellers, technologists, investors, and policymakers, crafting a rich ecosystem of engagement that mirrors the complexity of the M&E sector itself.The themes and templates curated under this banner are refreshingly forward — looking. They tackle not just today's industry pain points but anticipate tomorrow's cultural, economic, and technological shifts. From decentralisation of narratives and platform-neutral storytelling to immersive formats and multilingual access, WAVES has laid down a clear thesis: the future belongs to those who dare to reimagine.In doing so, it positions India as the Content Hub of the World, a nation not just exporting stories, but shaping the very grammar of global storytelling. The commercial vision that undergirds this ambition is bold and aspirational, showcasing India's intent to lead not only through scale, but through thought leadership.WAVES 2025 emerges at a moment when the "Creator Economy" is reshaping global production — consumption cycles. Here, India is not a passive participant but a proactive architect; fusing its demographic dividend, cultural wealth, and technological prowess into an unbeatable formula for soft power.WAVES is the conduit through which this soft power is being systematised, internationalised, and strategically leveraged.It is not just a summit. It is a signal — a signal that India is ready to anchor the future of M&E diplomacy through stories, ideas, and innovations that resonate across borders.The kinetic current of visibility, opportunity, collaboration, and growth generated by WAVES is designed to have a lasting ripple effect, influencing how future summits around the world are conceived, especially in terms of fostering international tie — ups, cinematic synergies, and media-tech alliances.At its core, WAVES is a think tank in motion — where storytelling meets strategy, policy meets participation, and art meets action. By blurring the lines between entertainment and engagement, it reminds the world that M&E is no longer a side-show to diplomacy. It is diplomacy. In an increasingly multipolar world, cultural influence is power. And the medium through which that power is asserted is communication — fluid, visual, participatory.Through M&E, nations now shape perceptions, steer conversations, and signal intent. WAVES situates India's M&E industry squarely within this strategic frame, projecting it as a potent tool of statecraft and global engagement. The brilliance of WAVES lies in its refusal to chase uniformity. It understands that the future of M&E is not about amplifying one dominant voice but about curating a chorus of perspectives.As the world negotiates climate shifts, social transformations, digital disruptions, and identity politics, storytelling must evolve — from monologue to mosaic.India, with its plurality of languages, genres, and formats, offers a compelling framework for this evolution. WAVES is a celebration of that plurality. It is a staging ground for narratives that are rooted in tradition but responsive to the future – narratives that can travel far, yet stay authentic. In a time where content is everywhere, WAVES is a reminder that context is king.And in this context, India leads not just as a creator, but as a curator of meaning in a fragmented world. To conclude, one of the key objectives of the summit is to have global M&E leaders invest in India.A lot of hard work and thought has gone into WAVES and officials are upbeat about its success. Sanjay Jaju, Secretary, I&B Ministry, said WAVES would be the first-ever global summit covering the entire gamut of the M&E industry.The most promising aspect of WAVES is the interest it has generated across the globe. The international outreach of the summit is evident by a line-up that boasts Adobe CEO Shantanu Narayen, YouTube CEO Neal Mohan, Instagram Head Adam Mosseri, Netflix CEO Ted Sarandos, marketing agency WPP's CEO Mark Read, Spotify's Chief Public Affairs Officer Dustee Jenkins, and NVIDIA's Vice President Richard Kerris — all of them will be part of the programming roster.The Ministry hopes that the summit will promote India as a "one-stop destination" for content creation, drive the country's creative economy through intellectual property cre-

# UCC on the horizon

As the BJP frames the Uniform Civil Code as a step toward national integration and gender justice, critics warn of growing unrest and constitutional challenges aheadAfter the controversial passage of the Waqf Bill, the Modi Government plans to implement the equally or even more contentious Uniform Civil Code (UCC) passed last year.This raises the question of whether it is the right time to push for the UCC amid ongoing protests against the Waqf Bill, which began after the UCC was approved in Parliament last year.The BJP has released a video recently on the achievements of Modi's first year in his third term and is preparing for the UCC implementation. The video, titled 'Big Moves Under Modi 3.0 — The Journey Has Just Begun...', suggests prioritising the UCC. The video presents it as an important step towards national integration and gender equality.Despite being proposed and withdrawn twice in 2019 and 2020, the UCC bill was eventually approved by Parliament last year. For the BJP, the UCC is a crucial part of its political agenda, alongside the completion of the Ayodhya temple and the abrogation of Article 370 in Jammu and Kashmir. The UCC is a complex issue.It has several angles, such as political, legal, legislative, religious, gender, and Constitutional perspectives. The country witnessed angry agitations even during the passage of the law. Just as the Waqf Act creates unrest, the UCC is bound to trigger nationwide agitations.It is worth noting that while many countries like France, the United Kingdom, the United States, and Australia have a UCC, others like Kenya, Pakistan, Italy, South Africa, Nigeria, and Greece do not.Prime Minister Modi defended the implementation of the UCC in Lok Sabha in December last year, stating that the Constituent Assembly, which drafted the Indian Constitution, wanted the Uniform Civil Code to be enacted by an elected Government.He also highlighted that BR Ambedkar, the chief architect of the Indian Constitution, strongly advocated for a uniform civil code preventing one-sided claims.The Apex Court also emphasised the need for a Uniform Civil Code (UCC) in 1985 to maintain national unity and recommended a single law for all citizens in 1995. In 2019, the Modi Government reaffirmed its commitment to the UCC.The Court had also declared Triple Talaq unconstitutional, promoting gender justice. Minority groups feel that personal laws are vital to cultural and religious identities, and implementing a Uniform Civil Code (UCC) could infringe on religious freedom under Article 25 of the Constitution. India currently has separate personal laws for various religious communities, including Hindus, Muslims, Christians, and Parsis, which govern issues like marriage, divorce, and inheritance. The UCC supporters argue for one law for all citizens.Moreover, experts warn that the UCC could overstep state legislative authority, challenging the principles of



cooperative federalism. The Portuguese Civil Code, introduced in the 19th century, is still in effect in Goa and has not been replaced since the state's liberation.Early this year, Uttarakhand implemented the UCC for the state. Other BJP-ruled states like Assam and Maharashtra want to push it through.The BJP may want to replicate this in different states.The challenges of implementing the UCC are many.While supporters argue for a UCC implementation, others caution against it, citing the need to respect religious and cultural diversity. The lack of consensus among political parties presents a formidable challenge. Many opposition parties and even some NDA allies, and some communities like the Muslims, have strongly opposed it. Ensuring effective implementation across the vast and diverse India is formidable, as it requires preparations for administration, infrastructure, resources, and significant public awareness and education about the UCC. Implementing the UCC brings up concerns about religious freedom and cultural identity.While the Supreme Court upholds the constitutional validity of the Uniform Civil Code, implementing it remains a contentious issue in Indian society and politics. It is a highly sensitive issue in India, with diverse cultures.Many minority communities are concerned about the potential risks to their religious liberties, highlighting the complexity of the issue.The Modi Government claims that the Uniform Civil Code (UCC) will secure equal property rights for women, ensuring fair distribution of a deceased person's assets among the spouse, children, and parents. Previously, only mothers inherited the property.Both parties need to give grounds for divorce. Some communities, like Muslims, are apprehensive that a UCC could undermine this and the protections that the Constitution has provided. Implementing a UCC due to concerns about losing their cultural identity or traditional practices is a key fear. It will be prudent to address the complexities of the implementation before pushing it through, mainly to avoid law and order agitations at the ground level.There are already demonstrations against the Waqf Bill, and the intention to implement the UCC will only add to the unrest. Therefore, a balanced approach, ensuring the rights of all communities, is the only way forward apart from mobilising a political consensus.

# Telugu Techie Jailed For 14 Yrs in H-1B Fraud Case!




In what could be considered a catastrophic outcome for a Telugu software engineer in the United States, he has been sentenced to 14 years in prison for a H1B Visa fraud. Here is a look into his story, and this could potentially serve as a worthy lesson for every Indian software engineer out there.Kishore Dattapuram, a 55-year-old Indian-origin tech entrepreneur from Santa Clara, California, has been sentenced to 14 months in federal prison for executing a large-scale H-1B visa fraud scheme.As the co-founder of Nanosemantics Inc., a tech staffing firm, Dattapuram submitted numerous fraudulent H-1B applications by falsely claiming that foreign workers had legitimate job offers.This allowed his company to create a bench of visa-ready workers who could be quickly placed at client companies, giving them an unfair edge in the competitive Bay Area tech market.In addition to prison time, Dattapuram will serve three years of supervised release, pay a $7,500 fine, and a $1,100 special assessment. The case, which began with a 2019 indictment, also involved two Indian-origin co-defendants Kumar Aswapathi (55) and Santosh Giri (48).All three pleaded guilty in November to one count of conspiracy to commit visa fraud and ten counts of visa fraud. The sentencing reflects the U.S. government's firm stance against visa fraud and the exploitation of immigration systems for business gain.This is a pretty significant development regarding the H1B visa fraud, and this could be serving as a strong lesson for the aspirants out there.

# Indo-Pak war situation: Get Ready US Travellers!

The warning situation between India and Pakistan has become a topic of conflict after the Pahalgam incident where a terrorism attack claimed the lives of 27 individuals. All 27 of these victims happened to be Indian natives and all of them are civilians.Incidentally, this prevailing situation could mean that the travel from India to United States could get that much tougher.When tensions rise between India and Pakistan, especially during military conflicts, Pakistan often closes parts of its airspace for safety reasons. This directly affects international flights, including those between India and the United States.Many flights from India to the U.S., especially from northern cities like Delhi, usually take the shortest path that passes through Pakistani airspace. If that route is blocked, airlines have to take longer paths, flying south over the Arabian Sea or detouring through Central Asia. This can add one to two hours to the journey.The longer routes mean more fuel is used, increasing costs for airlines. These costs may be passed on to passengers through higher fares. Flights may also face delays or even cancellations during periods of high tension.Such disruptions don't just affect passengers; they also impact cargo flights and international travel schedules. In short, conflicts involving Pakistan create a ripple effect across the skies, making travel between India and America more expensive, time-consuming, and unpredictable.In a way, this prevailing situation is going to largely change the logistical meters pertaining to the travel, for the above mentioned reasons.

# Amaravati 2.0 Is Here: CM Babu Meets PM Modi!



It is unknown fact that Amaravati is being seen as the lifeline project of Andhra Pradesh as this is the capital region that is expected to enhance the social economic situation of the state. On that note, chief minister, Chandra babu Naidu met with Prime Minister Modi today to discuss the Amaravati Project .Chandrababu met with Prime Minister Modi today and stated "The construction for our Praja Rajadhani will resume soon, renewing hope and marking a historic milestone in our state's journey to a prosperous future.Today, on behalf of the people of Andhra Pradesh, I extended a warm invitation to Hon'ble PM Modi Ji to join us in Amaravati to commemorate this special moment and inaugurate a fresh chapter of development.The Hon'ble PM also shared his visionary suggestions for our capital city, and we will implement them to build a world-class capital. During the meeting, I also apprised him of the key development projects in Andhra Pradesh and thanked him for the Union Government's continued support." He added. Chandra Babu stated that the Amaravati Project will be the lifeline for Andhra Pradesh in the days to follow. It is further communicated that this relaunch project is going to be held on May 2, and it will be attended by Prime Minister Modi himself.Has been officially announced through the protocol that Prime Minister Modi will be visiting Andhra Pradesh on May 2, and he will be taking bath in the Amaravati 2.0 Project re launch ceremony.This is going to be one of the most crucial political development in Andhra Pradesh politics in recent times.

# Vulgarity on OTT: What Supreme Court Said?



For a long time now, there have been several discretions and theories about the kind of content that is being cooked up on OTT. The relative content preference choices and the absurdity and nudity that is being displayed in the OTT content has become a topic of discussion.In this context, the supreme court's new ruling on the kind of content that is being seen on OTT is leading to new discussion. Here's a look into the story that is pertaining to the court order on the content on OTT.The Supreme Court of India has sought a response from the Central Government regarding the rise of obscene content on OTT platforms and social media.A bench led by Chief Justice D.Y. Chandrachud expressed serious concern over the easy accessibility of vulgar material online, particularly affecting young audiences. The court was hearing a Public Interest Litigation seeking stricter regulations on digital content.The petitioner argued that while the government has introduced certain IT Rules, their enforcement remains weak, allowing inappropriate material to flourish unche cked.The court emphasized the need for better mechanisms to monitor and control such content and has directed the Centre to file a detailed affidavit on the matter. The case highlights growing worries over the negative impact of unregulated online content on society, and stronger action may soon be considered to ensure safer digital spaces.It has to be seen what is going to be the counter in this case as this could being substantial change in the method of operations.

# What A Sight: Nandamuri Balakrishna Receives Padma Bhushan!



Nandamuri Balakrishna is one of the most enigmatic personalities in South Indian cinema, and he has the tenacity to grab the attention on social media with his peculiar action. Coming to the topic now, Balakrishna has been conferred with the mighty prestigious Padma Bhushan award by the government of India.The government had already communicated that Nanda muri Balakrishna is going to be a recipient of the prestigious Padma Bhushan award, which is the third highest civilian award .Coming to the topic now, it is established that Balakrishna was conferred with this physical award by the President of India Droupadi Murmu in New Delhi today. Balakrishna and a few others, including Tamil superstar, Ajith Kumar received this award from the President a few minutes back, and this visual is now going viral on social media.Back in the day, not too long ago, Balakrishna was not maintaining a very positive public image and his films also weren't of optimal quality. But there has been a complete turnaround in the imaging and public perception of Balakrishna in recent times, thanks to his persistent works.The good work done by Balayya through Basavatarakam Hospital and his remarkable achievement from the Hindupur constituency where he completed a hattrick of victories, followed by his good filmography in recent years have changed his image. This is going to get elevated that much further through the presentation of the Padma Bhushan award today.










## గుజరాత్‌పై ఘన విజయం.. రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే..?



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తమ పరాజయాల పరంపరకు బ్రేక్ వేసింది. వరుసగా ఐదు పరాజయాల తర్వాత విజయాన్ని నమోదు చేసింది. గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101) విధ్వంసకర శతకంతో 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. సూర్యవంశీ ధాటికి 210 పరుగుల భారీ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 25 బంతులు మిగిలి ఉండగానే చేధించింది.ఈ విజయంతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను వెనక్కి నెట్టి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడిన రాజస్థాన్ రాయల్స్ 3 విజయాలు మాత్రమే నమోదు చేసింది. ఏడింటిలో ఓటమిపాలైంది. ఇందులో 3 మ్యాచ్‌ల్లో విజయం ముంగిట బోల్తా పడింది. దాంతో ఆ జట్టు ప్లే ఆఫ్స్ సమీకరణం సంక్లిష్టంగా మారింది. అద్భుతం జరిగితే తప్పా ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరలేని పరిస్థితి నెలకొంది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఇంకా 4 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా.. ఈ నాలుగు మ్యాచ్‌లకు నాలుగు గెలిచినా.. ప్లే ఆఫ్స్ చేరలేదు. ఎందుకంటే ప్లేఆఫ్స్ చేరాలంటే కనీసం 16 పాయింట్స్ కావాలి.

### ప్లే ఆఫ్స్ చేరాలంటే..?

ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ ఖాతాలో 6 పాయింట్స్ ఉన్నాయి. చివరి నాలుగు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిచినా 8 పాయింట్స్ వస్తాయి. అప్పుడు 14 పాయింట్లు మాత్రమే ఆ జట్టు ఖాతాలో చేరుతాయి. ఈ పరిస్థితుల్లో ప్లే ఆఫ్స్ చేరాలంటే ఇతర జట్ల ఫలితాలు.. రన్‌రేట్‌పై ఆధారపడాల్సి ఉంటుంది. ప్లే ఆఫ్స్ చేరే టాప్-3 టీమ్స్ మినహా మిగతా జట్లు 14 పాయింట్స్‌లోపే పరిమితం కావాలి. అంతేకాకుండా రాజస్థాన్ రాయల్స్ కంటే తక్కువ రన్ రేట్ ఉండాలి. అలా జరిగితేనే రాజస్థాన్ రాయల్స్‌కు ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కుతుంది. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ రన్‌రేట్( -0.349) బాలేదు. తదుపరి మ్యాచ్‌ల్లో ఆ జట్టు విజయం సాధించడంతో పాటు రన్‌రేట్ మెరుగుపర్చుకోవాలి.

### తదుపరి మ్యాచ్‌లు ఏంటంటే..?

రాజస్థాన్ రాయల్స్ తమ తదుపరి మ్యాచ్‌లను ముంబై ఇండియన్స్(మే 1), కేకేఆర్(మే 4), సీఎస్‌కే(మే 12), పంజాబ్ కింగ్స్(మే 16)న ఆడనుంది. వైభవ్ సూర్యవంశీ తన విధ్వంసకర బ్యాటింగ్‌ను కొనసాగించడంతో పాటు ఇతర ఆటగాళ్లు రాణిస్తే.. రాజస్థాన్ రాయల్స్‌కు ఈ నాలుగు మ్యాచ్‌ల్లో విజయం సాధించడం పెద్ద విషయం కాదు.

## ఆ ఒక్కడే మా ఓటమిని శాసించాడు: శుభ్‌మన్ గిల్

రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు, టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తమ ఓటమిని శాసించాడని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో పవర్ ప్లేలోనే తమ విజయాన్ని లాక్కున్నాడని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తు చేసింది. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101) విధ్వంసకర శతకంతో రాజస్థాన్ రాయల్స్‌కు చిరస్మరణీయమైన విజయాన్ని అందించాడు. సూర్యవంశీ ధాటికి 210 పరుగుల భారీ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 25 బంతులు మిగిలి ఉండగానే చేధించింది.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన శుభ్‌మన్ గిల్.. పవర్ ప్లేలోనే తమ ఓటమి ఖాయమైందని చెప్పాడు. 'రాజస్థాన్ ఓపెనర్లు పవర్ ప్లేలోనే మా విజయాన్ని లాగేసుకున్నారు. ఈ గెలుపు క్రెడిట్ వారి విధ్వంసకర బ్యాటింగ్‌కే దక్కుతుంది. మేం ఇంకాస్త మెరుగ్గా ఆడాల్సింది. అయితే బయట కూర్చొని చాలా సలహాలు ఇవ్వవచ్చు. ఆరంభంలోనే మాకు కొన్ని అవకాశాలు వచ్చాయి. కానీ మేం వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాం. జట్టులో కొన్ని విషయాల్లో మేం ఇంకా మెరుగవ్వాలి.వెన్ను నొప్పితోనే ఫీల్డింగ్ చేయలేదు. ఈ మ్యాచ్ తర్వాత మాకు వరుసగా మ్యాచ్‌లు ఉన్నాయి. దాంతో ఫిజియో రిస్క్ వద్దన్నాడు. విశ్రాంతి తీసుకోమని చెప్పాడు. గెలిచినా.. ఓడినా మేం పెద్దగా పట్టించుకోం. ఓ మ్యాచ్ ముగిసిందనే భావిస్తాం. తదుపరి మ్యాచ్ అహ్మదాబాద్‌లో ఉంది. అక్కడ మాకు మంచి రికార్డ్ ఉంది. కాబట్టి పుంజుకుంటామని ఆశిస్తున్నా. ఈ రోజు వైభవ్ సూర్యవంశీది. అతని హిట్టింగ్ అద్భుతం. తనకు కలిసొచ్చిన రోజును అతను అద్భుతంగా ఉపయోగించుకున్నాడు.'అని శుభ్‌మన్ గిల్ కొనియాడాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్(50 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 84), జోస్ బట్లర్(26 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించగా.. సాయి సుదర్శన్(30 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 39) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రాజస్థాన్ బౌలర్లలో మహీశ్ తీక్షణ(2/35) రెండు వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ తలో వికెట్ పడగొట్టారు.అనంతరం రాజస్థాన్ రాయల్స్ 15.5 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగులు చేసి గెలుపొందింది. వైభవ్ సూర్యవంశీ సెంచరీకి తోడుగా యశస్వి జైస్వాల్(40 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 77 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు. రియాన్ పరాగ్(15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32 నాటౌట్) పర్వాలేదనిపించాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, రషీద్ ఖాన్ తలో వికెట్

# ఆరెక్స్ బ్యూటీ వాటితోనే సరిపెడుతుందిగా..?



బాలీవుడ్ లో సీరియల్స్ చేస్తూ ఉన్న భామని ఆరెక్స్ 100 తో టాలీవుడ్ కి పరిచయం చేశాడు డైరెక్టర్ అజయ్ భూపతి. పాయల్ రాజ్ పుత్ చేసిన ఆరెక్స్ 100 సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఐతే పాయల్ కన్నా ముందు అజయ్ ఈ పాత్ర చేయాలని తెలుగులో అప్పటికే పాపులారిటీ సంపాదించిన కొందరు హీరోయిన్స్ ని అడిగాడు. కానీ వాళ్లంతా ఆ పాత్రని రిజెక్ట్ చేశారు. ఐతే పాయల్ మాత్రం ఇలాంటి సినిమాతో ఎంట్రీ బాగుంటుందని ఆలోచించి పిక్ చేసుకుంది.ఇక ఆరెక్స్ 100 సినిమా రిలీజ్ తర్వాత పాయల్ రాజ్ పుత్ టాలీవుడ్ లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో హీరోయిన్ పాత్ర పాయల్ తప్ప వేరే ఎవరైనా నాట్ సూటబుల్ అనేలా చేసింది. ఐతే ఆరెక్స్ 100 తర్వాత పాయల్ కి మళ్లీ అదే తరహా పాత్రలు రావడం జరిగింది. ఐతే ఒకటి రెండు పర్వాలేదు కానీ తనని అందరు అలానే చూస్తున్నారని పాయల్ ఫీలైంది.కొన్ని సినిమాల్లో మంచి రోల్స్ పడినా అవి సరిగా ఆడకపోవడంతో అమ్మడు కెరీర్ లో వెనకపడింది. ఐతే మళ్లీ ఆరెక్స్ 100 డైరెక్టర్ అజయ్ భూపతితోనే మంగళవారం సినిమా చేసింది పాయల్ రాజ్ పుత్. ఆ సినిమాలో తన నటనతో మెస్మరైజ్ చేసింది అమ్మడు. అదేంటో పాయల్ లో కొత్త కోణాన్ని.. ఆమె లోని నటిని అజయ్ భూపతి మాత్రమే గొప్పగా చూపించగలుగుతున్నాడు. ఈ విషయంలో అజయ్ భూపతికి క్రెడిట్ ఇవ్వాల్సిందే.మంగళవారం సినిమాలో పాయల్ నటనతో ఇంప్రెస్ చేసింది. ఐతే ఆ తర్వాత మళ్లీ కెరీర్ ఊపందుకుంటుందని అనుకోగా పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ఐతే పాయల్ ఫ్రీ టైం లో ఎక్కువగా ఫోటో షూట్స్ చేస్తూ కాలం వెళ్లదీస్తుంది. అమ్మడు ఈమధ్య కాలంలో సినిమాల్లో కన్నా ఫోటో షూట్స్ లోనే ఎక్కువ కనిపిస్తుంది. అది పాయల్ ఫ్యాన్స్ కి కాస్త అసంతృప్తిగా ఉంది. అఫ్కోర్స్ సిల్వర్ స్క్రీన్ మీద చేసే గ్లామర్ షో కన్నా ఫోటో షూట్స్ తోనే ఫాలోవర్స్ ఎక్కువ ఎంటర్టైన్ అవుతున్నారు. అయినా కూడా పాయల్ ని మళ్లీ తర మీద చూడాలని ఉత్సాహ పడుతున్నారు. మంగళవారం 2 ఉంటుందని న్యూస్ వినిపిస్తున్నా అందులో పాయల్ ఉంటుందా లేదా కొత్త హీరోయిన్ ని తీసుకొస్తారా అన్న డౌట్ ఉంది.

## గ్యాప్‌ను పూరించాలని చూస్తోన్న సంయుక్త!



సినీ ఇండస్ట్రీలో ఎవరికి ఎప్పుడు ఎలా ఛాన్సులొచ్చి బిజీ అయిపోతారో తెలియదు. అందుకే అంటారు ఇండస్ట్రీలో ప్రతీ శుక్రవారానికి స్టార్లు మారుతూ ఉంటారని. అలా సడెన్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భీమ్లా నాయక్ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి ఆ సినిమాలో రానాకు జోడీగా నటించి అందరి కళ్లలో పడింది సంయుక్త మీనన్.మొదటి సినిమానే పవన్ సినిమా కావడం, దానికి తోడు ఆ సినిమా హిట్ అవడంతో సంయుక్తకు ఆఫర్లు క్యూ కట్టాయి. రెండో సినిమాగా కళ్యాణ్ రామ్ తో బింబిసార చేసింది. ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత మూడో సినిమాగా సార్ సినిమాను ధనుష్ తో కలిసి చేసి మరో సూపర్ డూపర్ హిట్ ను అందుకుంది సంయుక్త.దీంతో కెరీర్ స్టార్టింగ్ లోనే బ్యాక్ టు బ్యాక్ విజయాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న లక్కీ హీరోయిన్ గా సంయుక్త మారిపోయింది. సార్ తర్వాత మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష సినిమా చేస్తే ఆ సినిమా అందరినీ ఆకట్టుకుంది. విరూపాక్షలో ఏకంగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్ర చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది సంయుక్త.విరూపాక్ష తర్వాత సంయుక్త డిమాండ్, క్రేజ్ మరింత పెరిగాయి. దీంతో అమ్మడికి ఆఫర్లు కూడా బాగానే వచ్చాయి. విరూపాక్ష తర్వాత రెండోసారి కళ్యాణ్ రామ్ తో డెవిల్ సినిమా కోసం జతకడితే ఆ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే సంయుక్త నుంచి డెవిల్ తర్వాత మరో సినిమా వచ్చింది లేదు. సంయుక్త చేతిలో పలు ప్రాజెక్టులున్నప్పటికీ గతేడాది మాత్రం తన నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు.గతేడాది వచ్చిన గ్యాప్ ను ఫుల్‌ఫిల్ చేయడానికి ఇప్పుడు సంయుక్త చాలా గట్టిగా ట్రై చేస్తోంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో ఆరు సినిమాలున్నాయి. ఆ ఆరు ప్రాజెక్టుల్లో మూడు మైథాలాజికల్ సినిమాలే అవడం విశేషం. వాటిలో నిఖిల్ తో చేస్తున్న స్వయంభు, బెల్లంకొండ శ్రీనివాస్ హైంధవ, బాలయ్యతో చేస్తున్న అఖండ2 ఉన్నాయి. ఇవి కాకుండా శర్వానంద్ తో నారీ నారీ నడుమ మురారీతో పాటూ బాలీవుడ్ లో మహారాగ్ని క్వీన్స్ ఆఫ్ క్వీన్స్, మలయాళంలో రామ్ అనే సినిమా కూడా చేస్తోంది సంయుక్త. వాటిలో నారీ నారీ నడుమ మురారి సినిమా ఈ సమ్మర్ లో రిలీజ్ కానుండగా, అఖండ2 సెప్టెంబరులో రిలీజ్ కానుంది. ఎంతలేదన్నా ఈ ఇయర్ సంయుక్త నుంచి మూడు సినిమాలు రావడం పక్కా అని ఆమె లైనప్ చూస్తుంటే అర్థమవుతోంది.

## కాజోల్ నటవారసురాలిని చూశారా?

ఐదేళ్ల క్రితం నైసా వేరు.. ఇప్పటి నైసా వేరు! ఇంత నైసుగా ఎలా మారిందో కానీ, ఇటీవల నటవారసురాలి ఫోటోషూట్ల దూకుడు అమాంతం పెరిగింది. ప్రతి ఈవెంట్లోను తల్లి కాజోల్ తో పోటీపడి ఫోటోగ్రాఫర్స్ కి ఫోజులిస్తోంది. మమ్మీని మించి నైసా నైసుగా దర్శనమిస్తోంది. తనతో కలిసి ఈవెంట్లలో బోలెడంత సందడి చేస్తోంది. అది పెళ్లి వేడుక లేదా సినిమా ఈవెంట్, లేదా ఇంకేదైనా కానీ కాజోల్ తో పాటు నైసా దేవగన్ కనిపిస్తోంది.మునుపటితో పోలిస్తే నైసా దేవగన్ గ్లామరస్ వేషధారణలు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. నేటి జెన్ జెడ్



నటవారసురాళ్లతో పోటీపడుతూ ఈ బ్యూటీ అందాలను ఆరబోస్తోంది. తాజాగా నైసా దేవగన్ కొత్త అవతారంలో కనిపించింది.పదహారణాల దేశీ గాళ్ లా పట్టు పరికిణీలో గుబులు రేపింది. ఎరుపు, గోల్డ్ మిశ్రమ రంగు పరికిణీ దానికి కాంబినేషన్ గా బిస్కెట్ కలర్ టాప్ ధరించి మెడలో కాంబినేషన్ వజ్రాల హారం ధరించి నైసా ధగధగా మెరిసిపోతోంది. 22 ఏళ్ల నైసా అందచందాలు మైమరిపిస్తున్నాయి.ఈ లుక్ చూడగానే నైసా నైసుగుందమ్మా! అంటూ అభిమానులు తన అందాన్ని పొగిడేస్తున్నారు. ఇదే హుషారులో నైసా సినీ ఎంట్రీ ఇస్తుందని ఊహిస్తున్నారు. ఇప్పటి వరకూ కాజోల్- అజయ్ దేవగన్ తమ కుమార్తె సినీఎంట్రీ గురించి ఎలాంటి హింటూ ఇవ్వలేదు. ఇటీవల నైసా దేవగన్ తన తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ నటిగా మారాలని కోరుకోవడం లేదని కాజోల్ వెల్లడించడం నిరాశ కలిగించింది. ప్రస్తుతానికి నైసా స్టడీస్ పైనే దృష్టి సారిస్తోందని సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM